నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

శనివారం 1 మార్చి 2025 | పేజీలు 8





## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో వైభవంగా బెక్టాగన్ 2025 ఉత్సవాలు

వివరాలు 8లో



- రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా రూ.3,22,359 కోట్లు రాష్ట్ర వార్షిక బడ్జెట్
- సీఎం చంద్రబాబు సారథ్యంలో అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా రూపకల్పన
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట
- వైద్య, విద్య, వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత
- మంత్రులు స్వామి, గొట్టిపాటి, ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు, జనసేన, బిజెపి నేతలు


ఆర్థిక లోటును సైతం లెక్క చేయకుండా ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు ప్రకాశం జిల్లా కూటమి ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర శాసనసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 2025-26కి సంబంధించి శుక్రవారం రూ. 3,22,359 కోట్లతో ప్రవేశపెట్టారు.

## కష్టాల్లోనూ

# మెచ్చే బడ్జెట్

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

బడ్జెట్‌లో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేశారని జిల్లా మంత్రులు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, టూరిజం ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, యర్రగొండపాలెం ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు, ఉమ్మ డి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి జిల్లా అధ్యక్షులు శెగ్గం శ్రీనివాసరావులు వ్యక్తం చేశారు.




### అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా: మంత్రి స్వామి

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంతృప్తికరంగా ఉందని, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకనుగుణంగా బడ్జెట్ రూపొందించామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బడ్జెట్లో ఎస్సీ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, సంక్షేమ

మిగతా 3లో

## వెలిగొండ గురించి మాట్లాడే

# నైతిక అర్హత వైసిపికి లేదు

### నాడు ప్రాజెక్ట్ పూర్తి చేసి జాతికి అంకితం చేశామని నేడు మాట్లాడటం సిగ్గుచేటు

### మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ఫైర్

**సూర్యప్రతినిధి, ఒంగోలు**



కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంతృప్తికరంగా ఉందని, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షల కనుగుణంగా బడ్జెట్ రూపొందించామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్లో ఎస్సీ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చామని పేర్కొన్నారు. పేదల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందనే దానికి ఈ బడ్జెటే నిదర్శనమని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదన్నారు. గత అయిదేళ్లలో ప్రాజెక్టుకి వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. నాడు ప్రాజెక్ట్ పూర్తి చేసి జాతికి అంకితం చేశామన్నవారు నేడు నిధుల గురించి మాట్లాటడం ఏంటని మండి పడ్డారు. జగన్ జిల్లా ప్రజలను మోసం చేసారని వైసీపీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఒప్పుకున్నందుకు సంతోషంగా ఉందని వెల్లడించారు. వైసీపీ నాయకులు కానీ, ఎమ్మెల్యే చంద్రశేఖర్ గానీ వెలిగొండ కోసం పాదయాత్రలు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. వైసీపీ ఎమ్మెల్యేలకు చేతనైతే ముందు అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని కోరారు. వైసీపీ ఎమ్మెల్యేలు ఇకనైనా నాటకాలు మాని నిజాలు మాట్లాడాలని హితవు పలికారు. సీఎం

మిగతా 3లో

## మహాశివరాత్రి నేపథ్యంలో వైభవంగా రథోత్సవం

### ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల దంపతులు

### జ్వాలాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పురస్కరించుకుని మడనూరు గ్రామం నుంచి రథోత్సవం వైభవంగా ఈతముక్కలకు చేరుకుంది. శుక్రవారం రాత్రి జరిగిన రథోత్సవాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ దంపతులు ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. కన్నెశ్వరస్వామి రామలింగేశ్వరస్వామి కోదండరామ స్వామి జ్వాలాముఖి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి రథంలో ఊరేగించారు. రథోత్సవానికి ముందు ఆలయ ధర్మకర్త కొంపల్లి బుచ్చేశ్వరరావు కుమారులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవం జరిగినంత సేపు కొబ్బరికాయలు గుమ్మడికాయ లను భక్తులు రథం వైపు విసురుతూ హరహర శంభోశంకర అంటూ నినాదాలు చేశారు. రథోత్సవానికి మండల చుట్టుపక్కల గ్రామాల నుండి అశేషంగా భక్తులు హాజరయ్యారు. విద్యుత్ శాఖ అధికారులు ముందు జాగ్రత్తగా రథోత్సవం జరిగినంత సేపు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేశారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డివిజన్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు నేతత్వంలో 90 మంది పోలీసులు, స్పెషల్ పార్టీతో గట్టి బందోబస్తు నిర్వహించారు. రెండో పట్టణ సిఐ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో

మిగతా 3లో

## నేటి నుంచి నూతన వాహన చట్టం అమలు

### ప్రతి వాహనదారుడు తప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

### అతిక్రమిస్తే అధిక చలానాలు, చట్టపరమైన చర్యలు

### మీడియాతో ట్రాఫిక్ సిఐ వై.పాండురంగారావు




ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర మోటార్ వెహికల్ చట్టం మార్చి ఒకటో తేదీ నుంచి అమలులోకి వస్తుందని ఒంగోలు ట్రాఫిక్ సిఐ వై.పాండురంగారావు తెలిపారు. శుక్రవారం ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పూర్తి వివరాలను తెలియజేశారు. కొత్త చలానాలు అమలులోకి వస్తున్నందున ప్రజలందరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, తమ వాహనాలకి సంబంధించిన ఉపయోగంలో ఉన్న డాక్యుమెంట్స్ అన్నీ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఎవరు కూడా పెరిగిన చలానాల బారిన పడవద్దని, ప్రతి వాహన దారుడు పోలీస్ వారికి సహకరించాలని తెలియపరిచారు. హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడిపినందుకు 135 రూపాయలు ఉండగా, ప్రస్తుతం రూ.1000లు, అదేవిధంగా అన్నిరకాల చలనాలు పెరిగాయని తెలిపారు. లైసెన్స్, రిజిస్ట్రేషన్, బీమా డాక్యూమెంట్స్ కలిగి ఉండాలని, హెల్మెట్, సీటు బెల్టు ధరించాని, మద్యం తాగి డ్రైవింగ్ చేయడం చేయకూడదని పేర్కొన్నారు. వాహనదారులు కేంద్ర మోటార్ వెహికల్ చట్టం గురించి

మిగతా 3లో

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం గోడపత్రిక విడుదల



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బాల్య మరియు కౌమర కార్మిక వ్యవస్థ చట్టం 2016 ప్రకారం 18 సంవత్సరాల వయస్సు లోపల ఉన్న బాల బాలికలు ఎవరు కూడా పని ప్రదేశాలలో ఉండకూడ దని, అలా ఎవరైనా పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే వారి పై బాల కార్మిక చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ జె.వెంకట మురళి తెలి యజేశారు. ఈ సందర్భంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూ లనకు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ డి.వి శివప్రసా ద్, బాపట్ల అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సాయి జ్యోతి, సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ బడుగు కిషోర్ పాల్గొన్నారు.

## నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ ఎక్స్‌పో



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్ లో ప్రపంచ విజ్ఞాన దినోత్సవ సందర్భంగా ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థులు అనేక రకాల సైన్స్ విజ్ఞాన ప్రాజెక్టు లు తయారు చేసి సైన్సు యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. ఏజీఎం శివ నాగరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యరాణి, ఏవో సాంబశివరావు, సైన్స్ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులను అభినందించి ఉత్తమ సైన్స్ ప్రాజెక్టు లకు బహుమతులు అందజేశారు.

## జిల్లాస్థాయిలో తృతీయ స్థానం సాధించిన సూరేపల్లి విద్యార్థులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్:బాపట్ల జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో మండలంలోని సూరే పల్లి విపి అండ్ జి ఎస్ ఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచి బహుమతులు సాధించారని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కూచిభోట్ల శ్రీనివాసశర్మశుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్ సి.వి.రామన్ జన్మదినం సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయిలో బాపట్ల మున్సిపల్ హైస్కూలు నందు నిర్వహించిన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు దాసరి అమర్ అభిషిక్త(9వ తరగతి),ఆరేపల్లి గౌరీ మహేశ్వర్(8వ తరగతి)లు పోటీలలో పాల్గొని జిల్లా స్థాయిలో తృతీయ స్థానం సాధించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పాఠశాల పాలకవర్గ అధ్యక్షులు వేపూరి చలమయ్య కార్యదర్శి రావు వెంకటకృష్ణారావు లు విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

## జడ్పీహెచ్ఎస్‌లో ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దపట్టపు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు షేక్ సలీం బాషా ఆధ్వర్యంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఇంగ్లీష్ భాషలో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటు వినియోగించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం యం యల్ సి ఎన్నికలలో భట్టిప్రోలు గ్రామానికి చెందిన ఓటరు మహాశయులు భారీ సంఖ్యలో వచ్చి ఎన్నికలలో పాల్గొని ఓట్లు వేసిన ప్రతి సోదర,సోదరీమణులు అందరకూ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుచున్నామని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో భాగంగా గత పది రోజుల నుండి పలు విడతలుగా మిమ్ములను నేను,మాటీం ఆర్గనైజర్లు స్వయముగా కలసి,టెలిఫోన్ల ద్వారా మాట్లాడి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతు ఇవ్వమని అడిగిన నేపథ్యంలో మీయొక్క సహాయ,సహకారా లు అందించినందుకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేయు చున్నామన్నారు. ఈ ఎన్నికలలో ఎటువంటి ఆశలకు తావులేకుండా, భట్టిప్రోలు మరియు పరిసర గ్రామాల నుండి మాత్రమే కాకుండా సుదూర ప్రాంతాల నుండి కూడా స్వచ్ఛందంగా వచ్చి ఓటు వేసి సహకరించినందుకు మరొక పర్యాయము ధన్యవాదాలు తెలుపు చున్నామని సాయిబాబా పేర్కొన్నారు. మీయొక్క సహాయ సహకారములు ఎల్లవేళలా మాకు అందిస్తారని,మీకు సంబంధించిన పనులు గాని,సమస్యలు గాని ఉంటే మా దృష్టికి తీసుకువస్తే,వాటి పరిష్కారానికి ప్రభుత్వపరంగా, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు సహకారంతో మావంతు కృషి,ప్రయత్నం చేయగలిగిన వరకు చేస్తామని ఈ సందర్భంగా మీ అందరకు హామీ ఇస్తున్నామని సాయిబాబా తెలిపారు.

# విప్లవాత్మక మార్పులు సైన్స్‌తోనే సాధ్యం



నగరం, మేజర్‌న్యూస్ : వైద్య, పారిశ్రామిక రంగాల్లో విప్లవాత్మక మార్పులను సైన్స్ తెస్తోందని నిడుబ్రోలు పీబీఎన్ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ కె. శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో భౌతిక శాస్త్రం శాఖ ఆధ్వర్యంలో సర్ సివి రామన్ సేవలకు గుర్తించి జరుపుకునే జాతీయ సైన్స్ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సమకాలీన పదార్థ విజ్ఞానంలో నానో పదార్థాల నవీన పోకడలు అనే అంశంపై మాట్లాడారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ శాస్త్రీయ రంగంలో నూతన ఆవిష్కరణలకు ప్రేరణ కలిగిస్తాయన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులం దజేశారు. తొలుత రామన్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ కె. శ్రీనివాసరావును సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వి. వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ పి. వెంకటనారాయణ, శాఖాధిపతి డాక్టర్ పి. శ్రీనివాసరావు, అధ్యాపకులు బి. వెంకటేశ్వరరావు, వైవిఎ సారథి, ఆర్. ప్రసన్నబాబు, ఎ. శ్రీదేవి, కార్యాలయ సూపరింటెండెంట్ అమరేశ్వరెడ్డి, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు ఆరోగ్య భీమా, భరోసా: మాజీ ఎంపిపి



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రజ లకు ఆరోగ్య భీమా కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకుం టున్న చర్యలు నిరు పేద కుటుంబాల్లో భరోసా కలుగజ ేస్తున్నదని మాజీ ఎంపీపీ టిడిపి సీనియర్ నాయకురాలు గొట్టిపాటి పూర్ణ కుమారి గంగాధర్ పేర్కొన్నారు. శుక్రవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూత నంగా ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో శుభవార్త చెప్పిందన్నారు.చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేడు బడ్జెట్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఈ ఏడాది నుంచి కొత్త పథకం అమలులోకి తీసుకురాబోతు న్నట్లు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించడం జరిగిందన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు రూ 25 లక్షల ఆరోగ్య భీమా పథకాన్ని అమల్లోకి తీసుకు వస్తున్నట్లు వెల్లడించారని, దీని వల్ల మధ్యతరగతి అలాగే పేద ప్రజలకు ఎలాంటి ఖర్చులు లేకుండా కార్పొరేట్ వైద్యం చేయించుకోవచ్చునన్నారు. అంతే కాకుండా ప్రత్యేకంగా ఈ బడ్జెట్లో ఆరోగ్య శాఖ కోసం రూ 19,264 కోట్లు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖకు బడ్జెట్లో రూ 4,332 కోట్లు, అదేవిధంగా వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ 48,340 కోట్లు కేటాయించి రైతు సాధికారతకు,మహిళా సాధికారతకు ప్రభుత్వం పని చేస్తుందనే దానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ పథకా లకు కూడా బడ్జెట్లో కేటాయింపులు చేసినట్టు ఆమె పేర్కొన్నారు.

## ప్రభుత్వ హామీలను విస్మరించే బడ్జెట్



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్ర బడ్జెట్ ప్రభుత్వహామీలను విస్మరించే బడ్జెట్,భవిష్యత్తులో ప్రజలపై భారాలు,అప్పులు వేసే ప్రమాదకరమైన బడ్జెట్ అని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ విమర్శించారు. బడ్జెట్ సందర్భంగా శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ 3.22లక్షల కోట్ల అంచనా వ్యయంతో ప్రవేశపెట్టిన భారీ బడ్జెట్ రాష్ట్రాభివృద్ధి,ప్రజాసంక్షేమానికి తోడ్పడేదిగా లేదని అన్నారు.పైగా లక్షల కోట్లు అదనంగా అప్పు చేసే బడ్జెట్ లా ఉంది,80వేల కోట్లు ద్రవ్యలోటు ఉందని దాన్ని పూడ్చుకోడానికి ప్రజలపై అదనపు భారాలు వేసేదిగా ఉందన్నారు.పన్నులు ద్వారా ఆదాయం 14 వేల కోట్లు,పన్నేతర ఆదాయం 12 వేల కోట్లు పెంచి చూపడం ద్వారా ఇది ప్రజలపై భారాలు పెంచుతుందని లేదా అనుకున్న ఆదాయం రాలేదంటూ పథకాలకు కోతపెట్టే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. యువతను ఈ బడ్జెట్ నిరాశ పరిచిందని ప్రతిపక్షంలో ఉండగా అనివర్గాలు ప్రజలకు న్యాయంచేస్తామని చెప్పి మొ త్తం బడ్జెట్ లో విద్యారంగానికి గతంలో 11.37% కేటాయిస్తే ఇప్పుడు తగ్గించి 10.8%కి, గతంలో వైద్యానికి 6.2% నుండి 5,98%కి తగ్గించారు,బడ్జెట్లో దాదాపు మూడో వంతు మొత్తం1.02 లక్షల కోట్లు అప్పుపైనే ఆధారపడిన స్థితి దీనితో ఏది ఎంత వరకు ఆచరణకొస్తుందో చెప్పలేని పరిస్థితి.ఈ బడ్జెట్ గత ప్రభుత్వంలో కన్నా ఎక్కువగా అప్పుల ఊబి,ప్రజలపై భారాల మోత తప్పని పరిస్థితిలగా ఉంది అని విమర్శించారు.

## మహిళాభివృద్ధి సంఘాల లక్ష్యం



అద్దంకి, మేజర్‌న్యూస్: మహిళా అభివృద్ధి స్వయం సహాయక సంఘాల లక్ష్యం కావాలని ఏపిఎం కోటేశ్వరరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయం వద్ద విజన్ బిల్డింగ్ పై శిక్షణా కార్యక్రమం శుక్రవారం జరిగింది. మండలంలోని 42 గ్రామ సంఘాల అధ్యక్షులకు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమానికి ఏటీఎం కోటేశ్వరరావు ట్రైనర్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు గ్రామ సంఘాలు మండల సమాఖ్య స్థాయి లో రానున్న ఐదు సంవత్సరాల కాలంలో మహిళా అభివృద్ధికి తీసుకోవాల్సిన లక్ష్యాల గురించి శిక్షణ అందించారు. సంఘాల బలోపేతానికి తీసుకోవాల్సిన మార్గదర్శకాలపై చర్చించారు. పొదుపు రుణాలు సక్రమంగా జరుపుకోవాలన్నారు. సబ్సిడీతో కూడిన రుణాలను ఉపయోగించుకుని ఆదాయాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిసి శ్రీనివాసరావు వివో అధ్యక్షులు మండల సమాఖ్య అకౌంటెంట్ ఉన్నారు.

## ఆలోచనా దృక్పథంతోనే అభ్యున్నతి



నగరం, మేజర్‌న్యూస్: ప్రతి విషయాన్ని ఆలోచనా దృక్పథంతో పరిశీలిస్తే ప్రతి ఒక్కరూ అభ్యున్నతిని సాధిస్తారని రామన్ చెప్పిన స్ఫూర్తితో విద్యార్థులు మసలుకోవాలని మండల పరిధిలోని పెద్దవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. బదరీనారాయణ అన్నారు. శుక్రవారం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. రామన్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులందజేశారు. పాఠశాల సైన్స్ టీచర్లు రాఘవయ్య, రమేష్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ సుబ్బారావు, ఉపాధ్యాయులు నెహ్రూ, అనురాధ, సుదర్శన్, లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను వెలికితీసేందుకు ఎగ్జిబిషన్



నగరం, మేజర్‌న్యూస్ :విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి సైన్స్ పరికరాలతో చేసిన వివిధ రూపాలు ఎంతో ఉపకరిస్తాయని స్థానిక ఆర్‌సిఎం చర్చి ఫాదర్ రెవ ఫాదర్ తుమ్మ మర్రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన బాలయేసు ఇంగ్లీషు మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల లో విద్యార్థులు సైన్స్ పరికరాలతో ఆ యా రూపాలను ప్రదర్శించారు. తొలుత రామన్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ ఎల్సిటామ్, ప్రధానోపాధ్యాయులు సిస్టర్ సజీవ, ఉపాధ్యాయులు షేక్ మీరావలి, శ్రీరంజని, ఇతర ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


## విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే వారికి గుర్తింపు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అంకిత భావంతో పనిచేసే ప్రతి ఒక్కరికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని మండల విద్యాశాఖ అధికారి పి లాజర్,నీలం దేవరాజ్ లు అన్నారు. మండల కేంద్రమైన భట్టిప్రోలులో ఉపాధ్యాయులుగా 37 సంవత్సరాలు పనిచేసిన ఉపాధ్యాయులు మల్లికార్జున రావు ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా శుక్రవారం ఆయన కు ఘనంగా వీడ్కోలు పలికారు. ము ఖ్యఅతి థిగా విచ్చేసిన ఎంఈఓ మాట్లాడు తూ ఆయన క్రమశిక్షణ, అంకితభావా ల ను కొనియాడారు.మల్లికార్జున రవణ పలువు రు ఘనంగా పూలమాలతో శాలు వాలతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు బంధువులు,మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









# కష్టాల్లోనూ మెచ్చే బడ్జెట్







**మొదటి పేజీ తరువాయి** హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. పేదల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందనేదానికి ఈ బడ్జెటే నిదర్శనమన్నారు.

**సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట: ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి**

రాష్ట్ర శాసనసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 2025-26 సంవత్సరానికి రూ. 3,22,359 కోట్లతో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెటులో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద పీట వేశారని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పీటవేశారు. వ్యవసాయ రంగానికి రూ.48,341 కోట్లతో ప్రత్యేక బడ్జెటుతో పాటు మిగతా రంగాలకు కూడా బడ్జెటులో సముచిత స్థానం కల్పించారు. సంకీర్ణ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన అపూర్వమైన తీర్పుకనుగుణంగా బడ్జెట్ రూపొందించడం ప్రశంసనీయం అన్నారు. వైద్య-ఆరోగ్యానికి రూ.19,264 కోట్లు, పాఠశాల విధ్యకు రూ. 31,805 కోట్లు, ఉన్నత విధ్యకు రూ.2,506 కోట్లు, పరిశ్రమలకు రూ.3,156 కోట్లు, ఇంధన రంగానికి రూ.13,600 కోట్లు, రోడ్లు భవనాలకు రూ. 8,785 కోట్లతో పాటు అనేక శాఖ శాఖలకు నిధులు కేటాయింపు జరగడం కూటమి ప్రభుత్వ సుపరిపాలనకు నిదర్శనం అన్నారు. విభజన లోటుతో పాటు, గత ప్రభుత్వ అసమర్థ పాలనతో, బాగా వెనుకబడిన రాష్ట్ర ప్రగతి పునర్నిర్మాణానికి నరేంద్ర మోదీ సహకారంతో పాటుపడుచున్న నారా చంద్రబాబు నాయుడుకి పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమం - అభివృద్ధితో పాటు అన్ని రంగాలకు సముచిత స్థానం కల్పించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడుకి కృత్జ్ఞతలు తెలిపారు.

**అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత: ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత కల్పించారని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌పై శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదాయం, అప్పులు బేరీజు వేసుకుంటూ ప్రాధాన్యత క్రమంలో పథకాల అమలుకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం తాజాగా మరో అడుగు ముందుకు వేసిందని జనార్దన్ రావు తెలిపారు. విద్యార్థుల చదువులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ తల్లికి వందనం పథకం అమలుకు బడ్జెట్లో రూ.9,407 కోట్లు నిధులు కేటాయించడం శుభ పరిణామం అన్నారు. బీసీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో పెద్దపీఠ వేసిందని కొనియాడారు. బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం మరోసారి బీసీల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుందని తెలిపారు. ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు కోసం రూ.6,705 కోట్లు కేటాయిండాన్ని తను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు అన్ని రంగాల అభివృద్ధికి ముందుచూపుతో నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

**ఆర్థిక పరిస్థితిని పట్టాలెక్కించే బడ్జెట్: ఎమ్మెల్యే ఏలూరి**

సీఎం చంద్రబాబు దార్శనికత, సమర్థతతో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టి కేటాయింపులు చేశారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక పద్దు సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉంది. వైసీపీ విధ్వంసానికి చికిత్స చేసేలా బడ్జెట్ రూపొందించారని పేర్కొన్నారు. పోలవరం సహా పెండింగ్ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారని ఈ బడ్జెట్‌తో రాష్ట్రం సస్యశ్యామలంమవుతుందన్నారు. పోలవరం-బనకచర్ల అనుసంధానంతో గేమ్‌ఛేంజర్ అవుతుందన్నారు. వ్యవసాయ బడ్జెట్‌తో రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు తగ్గించే చర్యలు చేపట్టింది. బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా, అభివృద్ధికి బాటలు వేసేదిగా ఉంది. సూపర్‌సిక్స్ హామీల అమలుకు తగిన కేటాయింపులు జరిపారు. జల్‌జీవన్ మిషన్ పథకం పొడిగింపు ద్వారా రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరుతుంది.

**అభివృద్ధిని కాంక్షించే నిర్మాణాత్మక బడ్జెట్: ఎమ్మెల్యే వేగేశన**

నిర్మాణాత్మకమైన అభివృద్ధిని కాంక్షించే విధంగా ప్రభుత్వం బడ్జెట్ పెట్టిందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి బడ్జెట్ జనరంజకంగా ఉందని కొనియాడారు. ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలు ఈ బడ్జెట్ లో అద్భుతంగా ఆవిష్కృతం అయ్యాయన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు హామీల అమలుకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. అన్నదాతల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించిందని తెలిపారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమని అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా అమ్మకు అగ్ర తాంబూలం ఇచ్చారన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేలా సహజ వనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారని వెల్లడించారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్, అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు.

**బడ్జెట్లో మేనిఫెస్టో హామీల అమలుకు అధిక ప్రాధాన్యం ఏపి టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ**

అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసానిబాలాజీ హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ను అద్భుతంగా రూపొందించిందన్నారు. బడ్జెట్లో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఎన్నికల మేనిఫెస్టో హామీల అమలుకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పించన్లకు బడ్జెట్లో నిధులు కేటాయించడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా బడ్జెట్లో కేటాయింపులు చేశారని తెలిపారు. పర్యాటకం, క్రీడలు, సంస్కృతి అభివృద్ధికి బడ్జెట్లో సముచిత ప్రాధాన్యం ఇచ్చి కేటాయింపులు చేయటం హర్షణీయమన్నారు.

**జనరంజక బడ్జెట్: దర్శి ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

రాష్ట్ర శాసనసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ జనారంజకమైన బడ్జెట్‌గా తెలుగు దేశం పార్టీ దర్శి ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అభివర్ణించారు. ఆంధ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి నిర్మాణానికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారు. పెను ఆర్థిక భారం ఉన్న కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా తొలిసారి 3.22 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి తన అనుభవాన్ని చాటిన ఆర్థిక శాఖా పయ్యావుల కేశవ్‌కి డాక్టర్ లక్ష్మి అభినందనలు తెలిపారు. సవాళ్ళను ఎదుర్కొంటూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మీద పవన్ కళ్యాణ్, నారా లోకేష్ పట్ల ప్రజల్లో నిండిన విశ్వాసానికి ధీటుగా ప్రజారంజక బడ్జెట్‌ను కూటమి ప్రభుత్వంప్రవేశ పెట్టిందన్నారు. రాష్ట్ర భవిష్యత్ నిర్మాణానికి బలమైన ఆర్థిక ప్రణాళికలతో నిండిన బడ్జెట్ ఇది అని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు.

## వైభవంగా రథోత్సవం

**మొదటి పేజీ తరువాయి** కొత్తపట్నం ఎస్సై సుధాకర్ రథోత్సవానికి ఎలాంటి లేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టారు. శెంబు ప్రసాద్‌రెడ్డి జాలిరెడ్డి, తహసిల్దార్ పి.మధుసూదన్ రావు, ఈవో, మండల తెలుగుదేశం నాయకులు, ద్వారగోపల శ్రీనివాస్‌రెడ్డి, గేనం సుబ్బారావు, రామచంద్ర గౌడ్, ఖాసిం, బలగాని వెంకటేశ్వర్లు, సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, ఆరుగురు ఎస్సైలు, 80 మంది పోలీసులు భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## వెలిగొండ గురించి మాట్లాడే నైతిక అర్హత వైసిపికి లేదు

**మొదటి పేజీ తరువాయి** చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం వెలిగొండకు కేటాయించిన నిధులతో పనులు వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా ఈ ప్రాజెక్టుకు సరిపడా నిధులను కేటాయించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు మంత్రి స్వామి తెలియజేశారు.

## నేటి నుంచి నూతన వాహన చట్టం అమలు

**మొదటి పేజీ తరువాయి** తెలుసుకోవడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం చాలా ముఖ్యమని, ఇది రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి సహాయపడుతుందన్నారు. అందరూ కూడా అమెండ్మెంట్ అయిన వాహన చట్టాన్ని గౌరవిస్తూ, అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, జరిమానాల బారిన పడకుండా ఉండాలని జిల్లా ప్రజలను కోరారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఎస్ఐలు డి.శ్రీనివాసరావు, నజీర్‌భాష, మాల్యాద్రి, అస్లాం, సిబ్బంది ఉన్నారు.

## శ్రీ సూర్యవిద్యానికేతన్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని అన్నవరప్పాడు 2వ లైన్‌లో శ్రీ సూర్యవిద్యానికేతన్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. దీనిని పాఠశాల కరస్పాండెంట్ రామాల వెంకటరామిరెడ్డి, ప్రిన్సిపాల్ బిఎస్ఆర్ శాస్త్రి ప్రారంభించారు. వివిధ తరగతుల విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రదర్శనల ద్వారా తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. 7వ తరగతి విద్యార్థి యశ్వంత్ చే పునరుత్పాదక ఇంధన ఉద్యానవనం ప్రదర్శించబడింది. ఫైరోజీ, ప్రవస్తి, కాత్యాయనిచే నీటి చక్రం ప్రదర్శించినది. 7వ తరగతి బాలప్రవీణ్ చే సముద్రంపై హైడ్రాలిక్ బ్రేక్ పనిచేయడం ప్రదర్శించబడింది.

**నగరపాలక సంస్థ కార్యాలయము - ఒంగోలు**

**వేలం నోటీసు**

ఈ కార్యాలయము ఆర్.ఓ.సి. నెం. 2806/2022-ఎ1, తేది. 28-2-2025 మేరకు ఒంగోలు నగరపాలక సంస్థ యాజమాన్యం నందు గల శ్రీ దామోదరం సంజీవయ్య కూరగాయల మార్కెట్‌లోని పాత చేపల మార్కెట్ నందలి షాపులు, రంగారాయుడు చెరువు వద్ద గల గాంధీ పార్కు ప్రాంగణంలోని ఆర్.సి.సి. హట్స్, అద్దంకి బస్టాండ్, మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్, శ్రీ దామోదరం సంజీవయ్య కూరగాయల మార్కెట్ నందలి ఆఫీసు కాంప్లెక్సు భవనము, రీటైల్ షాపులు, ఫేష్ హాస్పిటల్ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్సు నందలి షాపు రూములు లీజుకు ఇచ్చుటకు తేది. 11-03-2025న ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయము నందు టెండర్ కం బహిరంగ వేలం షరతులకు లోబడి నిర్వహించబడును. ఇతర వివరముల కొరకు అన్ని ప్రభుత్వ కార్యాలయముల నోటీసు బోర్డు నందు గాని ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయపు నోటీసు బోర్డు నందు ఉంచబడిన వేలం నోటీసు ద్వారా తెలుసుకొనవచ్చును. మరియు కార్యాలయ పనివేళలలో రెవెన్యూ విభాగము నందు సంప్రదించగలరు.

కమీషనరు
ఒంగోలు నగరపాలక సంస్థ

# కలెక్టర్, ఎస్పీలను కలిసిన టిడిపి నేతలు



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారీయా, ఎస్పీ ఏ.ఆర్.దామోదర్‌లను మండలంలోని చింతపూడు గ్రామానికి చెందిన మండల టీడీపీ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త,జివిఆర్ ట్రస్ట్ నిర్వాహకులు గుంటిమడుగు శ్రీనివాసవర్మ, జిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి, జిల్లా షీప్ సొసైటీ డైరెక్టర్ యం.రామకృష్ణ, మండల టిడిపి నాయకులు బొబ్బూరి రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మండలంలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా మండల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేయాలని అదేవిధంగా ప్రభుత్వ భూములు పశువుల బీడుభూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని మండలంలో రెవెన్యూ భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేకచర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను నాయకులు కోరారు. అనంతరం ఎస్పీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని శాంతిభద్రత లు వివాదాలు ఘర్షణలు లేకుండా ప్రశాంతంగా ఉన్న ట్లు ఎస్పీకి నాయకులు వివరించారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్, ఎస్పీలను కలిసిన వారిలో జి.వి.శ్రీనివా సవర్మ, షీప్ సొసైటీ చైర్మన్ తోడేటిగోపి, డైరెక్టర్ రామ కృష్ణ, బొబ్బూరి రమేష్, టీచర్ కిరణ్, పలువురు ఉన్నారు.

# విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచాలి



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల సైన్స్ పట్ల ఆసక్తిని పెంచి ఆలోచన శక్తిని ప్రతి విద్యార్థిలో పెంపొందించాలని ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సాంకేతిక మండలి జిల్లా కోఆర్డినేటర్ పవని భాను చంద్రమూర్తి అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని నూనె రంగనాయకులు పానకాలు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సైన్స్ అనేది విద్యార్థి మేధస్సుకు దోహదపడే అంశమని ఒక సబ్జెక్టుగా కాకుండా జీవితానికి ముడిపడే అంశంగా సైన్స్ భావించాలని చెప్పారు. సైన్స్ వల్లనే అన్ని రంగాలు అభివృద్ధి చెంది ముందుకు దూసుకెళ్తున్నాయని, సైన్స్ అభివృద్ధి ఫలాలు పేదవారి సంక్షేమం కోసం పాటుపడేలా భవిష్యత్తులో శాస్త్రవేత్తలు కృషి చేయాలని అన్నారు. ఎందరో శాస్త్రవేత్తల కృషి ఫలితంగా ఈరోజు మానవుడు సుఖవంతమైన జీవితాన్ని గడుపుతున్నాడని అదే సమయంలో కాలుష్యం బారిన పడకుండా ప్రకృతిని కాపాడుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. సైన్స్‌ను మనం మంచికి ఉపయోగిస్తే మంచి చేస్తుందని చెడుకి వాడితే మరింత నాశనం తప్పదని సూచించారు. సైన్స్ మానవ శ్రేయస్సుకు దోహదపడేలా భవిష్యత్తు పరిశోధనలు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం అప్ కాస్ట్ వారి సహకారంతో విద్యార్థులకు క్విజ్ వ్యాసరచన వకృత్వం తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలూరి వెంకటేశ్వర రావు,సైన్స్ ఉపాధ్యాయులు జగన్నాథ్,సురేష్,ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వంతో అనేక ప్రయోజనాలు



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో అనేక ప్రయోజనాలు పొందవచ్చునని టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. బూత్ ఇన్చార్జి లకు టిడిపి సభ్యత్వ కార్డులను అందించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు బూత్ ఇన్చార్జిలు సభ్యత్వ కార్డులను అందించాలన్నారు. పేద ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రారంభించిన తెలుగుదేశం సభ్యత్వం అంటే ఓ గౌరవం అన్నారు. టిడిపి సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు బీమా కూడా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బొల్లా నరసింహారావు, అడుసమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, గుంటుపల్లి శ్రీనివాసులు, పందిటి హరీష్ మల్లెబోయిన బాల బ్రహ్మయ్య, షేక్.ఖాజా రంతుల్లా, మల్లె బోయిన గురుబ్రహ్మం, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ, నల్లబోతుల వెంకటేశ్వర్లు, ధనింకుల వెంకట్రామయ్య, బద్దిపూడి మార్కు, మండ్లా రమణయ్య, గుత్తి మహేష్, ఠాగూర్, పత్తు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి



కొమరోలు, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి భావి భారత శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమంలో వక్తలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్బీఎన్ఆర్ యం పాఠశాలలో పాఠశాల యాజమాన్యం బంధుగుల సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, ప్రిన్సిపల్ రేవతి, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశ్విని కుమార్, సైన్సు ఉపాధ్యాయుడు విశ్వరూపంలు సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన కనుగొన్న ఎన్నో రకాల సైన్స్ ఇన్వెన్షన్ల వల్ల భారతదేశానికి వచ్చిన గుర్తింపును ఆయన మేధస్సును, ప్రతిభను విద్యార్థులకు తెలియజేస్తూ అందుకే ఆయన కనుగొన్న ఇన్వెన్షన్ గొప్పతనాన్ని సంతరించుకున్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని తెలియజేశారు. సివి రామన్ ప్రపంచ మేటి శాస్త్రవేత్తలలో అగ్రగన్యుడని దేశ సైన్సు అభివృద్ధిలో తనదైన ముద్రవేశారని, ప్రతి విద్యార్థి ప్రశ్నించడం పరిశీలించడం ద్వారా ప్రకృతి సూత్రాలను నిర్ధారించుకుంటూ, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, ఆ విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని తెలియజేశారు. కావున విద్యార్థులంతా మూఢనమ్మకాలను వదిలి భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని అందుకు కఠోరమైన కృషి చేయాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ను అతిథులు ఉపాధ్యాయులు పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. శాస్త్రీయ దృక్పథం ఉట్టిపడే విధంగా విద్యార్థులు తయారుచేసిన పరికరాలను ప్రయోగాలను విద్యార్థులు తల్లిదండ్రులు చూపరులు చూసి అభినందించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాలలఉపాధ్యాయులు నిర్మల కుమారి, అనిల్,రహమత్, మస్తాన్,మహేందర్ రెడ్డి, రమేష్ బాబు, విజయకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రిపురాంతకేశ్వర స్వామి రథోత్సవం




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని త్రిపురాంతకంలో స్వయంభుగా వెలసిన శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవంలో భాగంగా మూడో రోజు స్వామివారాల ఉత్సవ విగ్రహాలను పూలమాలలు వేసి పట్టు వస్త్రాలు ధరింపజేసి భూమిపై కూర్చుండబెట్టి గురువారం రథోత్సవం కార్యక్రమంలో వేలమంది మందిభక్తులు భక్తిశ్రద్ధలతో రథశాల నుండి నాలుగు కాళ్ల మండపం వరకు శివనామస్మరణతో రథోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు దర్శి పోలీస్ సబ్ డివిజనల్ పోలీస్‌అధికారి, లక్ష్మీనారాయణ, త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి అస్సాను దేవస్థానం కార్య నిర్వహణ అధికారిని రజనీకుమారి మండల రెవెన్యూ తహసిల్దార్ శ్రీనివాసులు దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు సుబ్బారావు రథోత్సవకమిటీ వంశపారంపర్య ధర్మకర్తలు ఇమ్మడిశెట్టి, గోళ్ళ వంశీయులు ఆలయ ప్రధాన అర్చకులు విశ్వం నారాయణ శర్మ పాలంక ప్రసాద్ శర్మల చే వేదమంత్రాలతో మేళతాళాల మధ్య అశేష జనవాహినితో ఇసుక వేస్తే రాలనంత భక్త సమూహంతో శివ శివ హర హర అంటూ పూజించిన గుమ్మడికాయలను బలిహరణం ఇచ్చి టెంకాయలు కొట్టి కర్పూర నీరాజనాలతో రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ రథోత్సవ కార్యక్రమం ముందు త్రిపురాంతకం మహిళలు ఒంగోలు కాటం శ్రీనివాసులు చేత భక్తి రసమైన పాటలతో నువ్వు నృత్యం చేస్తూకోలాటం వేశారు. రథోత్సవం చూసేందుకు వచ్చిన భక్తులను కోలాటం నృత్యంతో ఆలోచింపజేశారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా వచ్చిపోయే భక్తులకు అసౌకర్యం లేకుండా జిల్లా పోలీస్‌ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాలతో దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్పెక్టర్ అస్సాను, సీఐలను ఎస్ఐలను అత్యధిక మంది పోలీస్ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈ రహస్తివ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ విషయంలో పోలీస్ పాత్ర చెప్పుకోతగిన విశేషం. ఈ కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా శివోహం హరహర అంటూ శివనామస్వరంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజలు మనస్సులో చిరస్థాయిగా నిలిచిన ఇర్షాద్



దర్శి, మేజర్‌న్యూస్: జనసేన నాయకులు షేక్ ఇర్షాద్ భౌతికంగా మన మధ్యలో లేనప్పటికి ప్రజలు మనస్సులో చిరస్తాయిగా నిలిచాడని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి పట్టణంలోని అద్దంకి రోడ్‌లో పోలేరమ్మవారి దేవస్థానం ఎదురుగా ఎస్.యం.ఎస్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు స్వర్గీయ షేక్ ఇర్షాద్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వరికూటి నాగరాజు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అన్నిరకాల జాగ్రత్తలు తీసుకున్న తరువాతే అనుమతులు



అద్దంకి, మేజర్‌న్యూస్: అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్న తరువాతనే కంకర క్వారీకి అనుమతులు ఇచ్చే అవకాశం ఉందని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. మండలం లోని ధర్మవరం కొండల్లో శ్రీ గాయత్రి మినరల్స్ అండ్ ఇన్ఫ్రా ప్రాజెక్టు యాజ మాన్యం కంకర క్వారీ చేసేందుకు దరఖాస్తు చేశారు. అమేరకు ఒంగోలు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ప్రజాభిప్రాయసేకరణ శుక్రవారం నిర్వహిం చారు. కొండ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ సభలో ధర్మవరం కొండ సమీపంలో కంకర క్వారీ ఏర్పాటు చేయడం పట్ల ధర్మవరం, రామకూరు గ్రామస్తులు తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేశారు. ధర్మవరం గ్రామ తెదేపా నేత చాగంటి రాజేంద్ర మాట్లా డుతూ క్వారీల్లో జరుగుతున్న పనులు కారణంగా పంట పొలాలు దెబ్బతింటున్నాయని, రహదారులపై వాహనాలు ప్రయాణించలేకపోతున్నట్లు చెప్పారు. అటు ధర్మవరం, ఇటు రామకూరుల్లో ఏర్పాటు చేయాల్సిన ప్రజాభిప్రాయ సేకరణను కొండప్రాంతంలోఏర్పాటు చేయడంలోనే వారి పనితీరు అర్థమవుతుందని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. క్వారీలో చేపట్టిన పేలుళ్ల కారణంగా సమీపంలోని తమ ఇళ్లకు పగుళ్లు వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో చీరాల ఆర్డీవో టి. చంద్రశేఖరనాయుడు, అద్దంకి, జే.పంగులూరు తహసీల్దార్లు జి. శ్రీచరణ్, పి.సింగారావు, సీఐ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# నజీర్ సేవలు మరువలేనివి



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రికార్డు అసిస్టెంట్ గా పనిచేసి, 36 సంవత్సరాలు ఉద్యోగం చేసిశుక్రవారం రిటైర్డ్ అయిన ఎస్‌కె నజీర్ బాషా సేవలు మరువలేనివని హెచ్‌యం కిరణ్ కుమారి అన్నారు. ఉద్యోగ విరమణ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి నందు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.కిరణ్ కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా రాజంపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.చంద్రమోహన్, దర్శి గర్ల్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్‌కే ఖాదర్ మస్తాన్, పోతవరం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎన్.వెంకటేశ్వర్లు, చందలూరు ప్రధానోపాధ్యాయులు గురు ప్రసాద్, హాజరయ్యారు. అతిథులుగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ బొట్టు రామా రావు, ఎంపీ టీసీ ఐ.సుబ్బారెడ్డి, మాజీ సర్పంచి గొర్రె సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొని నజీర్ బాషా సేవలు ను కొనియా డారు. నజీర్ భాషా ఉపాధ్యాయులు, బంధువులు ,స్నే హితులు గ్రామస్తులు విద్యార్థిని, విద్యా ర్థులు, వంట సహాయ సిబ్బంది శాలువాలు, పూలదండలతో సన్మాని ంచారు. ఈ సందర్భంగా నజీర్ బాషా మాట్లాడుతూ ఈ కార్యక్రమంకు విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు తెలి యజేశారు. తను చివరగా పనిచేసిన ఈ పాఠశాలకు 40 వేల రూపాయలు విరాళం తో ప్రింటర్‌కం ఫోటో స్టాట్ మిషన్‌ను బహుమతిగా అందజే శారు. కార్యక్రమ ంలో గ్రామ నాయకులు చిన నాగిరెడ్డి, కొండవీటి వెం కటనా రాయణ, అయన కోట కోటేశ్వర రావు, పాఠశాల సిబ్బంది కృష్ణారావు, జనార్ధన్ రెడ్డి, తిరు పతిరావు, రెడ్డి నాయక్, గమనయేల్, వెంక టేశ్వర్లు, కోటేశ్వరరావు, మాల కొండయ్య, రంగయ్య, సీతామహాలక్ష్మి, జీనత్ బేగం పాల్గొన్నారు.

# కనుల పండువగా రథోత్సవం






భక్తులతో జనసంద్రమైన దర్శి.
కోలాటం ఆడిన
గొట్టిపాటి లక్ష్మి దంపతులు

నాయకురాలుగా కాదు
సేవకురాలిగా పని చేస్తా

దేవుని దయ ప్రజల ఆశీస్సులతో
కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ
సుఖ సంతోషాలతో ఆనందంగా
జీవించాలి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దర్శి మేజర్ న్యూస్. మహా శివరాత్రి పండుగ పర్వదినం సందర్భంలో భాగంగా రథోత్సవం కార్యక్రమం కన్నుల పండుగ లాగ సాగింది.దర్శి పట్టణంలో మహా శివుని రథోత్సవంలో శుక్రవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి - డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు రథాన్ని లాగి రథోత్సవంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ కూటమి 9 నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ రాష్ట్రాభివృద్ధి ప్రజల



అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , యువ నేత మనస్ఫూర్తి ప్రదాత ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు ప్రజా పాలన నడుస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి, సంక్షే మం రెండు కళ్ళుగా నేడు అసెంబ్లీలో జన రంజక బడ్జెట్ను మన ప్రభుత్వం ప్రవేశపెట్టిందని డాక్టర్లక్ష్మి అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు మన బడ్జెట్లో అధిక ప్రాధాన్యతనిస్తూ ఆర్థిక శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్ నేడు బడ్జెట్ను ప్రవేశ పెట్టడం మన అభివృద్ధికి మన ఆకాంక్షల నెరవేర్చేందుకు దోహదపడగలరని ఆమె అభిప్రాయపడ్డారు. ఇలా ప్రజా పాలన అందిస్తూ నిరంతరం మనం ప్రజల కోసం పని చేస్తున్నాం.పట్టణంలో ఈ రథోత్సవ కార్యక్రమాల్లో నేను రథాన్ని లాగే భాగ్యం కలగడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. దర్శి ప్రజల అభివృద్ధి దర్శి ప్రజల ఆకాంక్షల నెరవేర్చే లక్ష్యంగా నిరంతరం ప్రజల కోసం ప్రజల ఆకాంక్షల కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. దేవుడి కరుణ ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజల కోసం నిరంతరం పాడుతున్నాం. అందులో భాగంగానే దర్శి ప్రాంతంలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా ప్రతి లబ్ధిదారునికి అందించడం మౌలిక సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం.

రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాలను ప్రతి గ్రామంలో, దర్శి పట్టణంలో కల్పించడమే నాలక్ష్యంగా ముందుకు వెళుతున్నాను దర్శిని అభివృద్ధి దర్శిగా తీర్చిదిద్దేందుకు విద్యా, వైద్యం, మంచినీటి వస్తువులను కల్పిస్తూ దర్శి ప్రాంతానికి ఒక సేవకురాలుగా పనిచేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నానన్నారు. డాక్టర్ లక్ష్మి తో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు గారు, , డీస్పీ బి లక్ష్మి నారాయణ సి.ఐ రామారావు, ఎస్.ఐ మురళి తహసీల్దార్ శ్రవణ్ కుమార్, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య జనసేన నాయకులు వరికూటి నాగరాజు, మున్సిపల్ కమిషనర్ మహేష్ శివాలయం, శివాలయం చైర్మన్ నారపుశెట్టి శివ, నియోజకవర్గంలోని అశేష ప్రజానీకం పాల్గొన్నారు.





## శ్రీచైతన్యలో ఘనంగా సైన్స్ ఎక్స్‌పో

కందుకూరు, మేజర్న్యూస్: పట్టణములోని కోటారెడ్డి నగర్ లో ఉన్న శ్రీ చైతన్య హైస్కూలు లో "నేషనల్ సైన్స్ డే" ను శుక్ర వారము పాఠశాల ఆవరణ లో సైన్స్ ఎక్స్ పో ని ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమము శ్రీ చైతన్య హైస్కూలు ప్రిన్సిపల్ బి.సురేష్ ఆధ్వరంలో సీనియర్ శాస్త్రవేత్త కెవికె హెడ్, డా.జి.ప్రసాద్ బాబు ముఖ్య అతిథి విచ్చేసి వివిధ విజ్ఞానిక నమూనాలను వీక్షించి విద్యార్థులను ప్రశంసించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నేటి విద్యార్థులు నోబెల్ బహుమతి గ్రహీత, భారత రత్న సి.వి రామన్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుడిని ఆదర్శంగా తీసుకుని నూతన అవిష్కరణలు ఎన్నో కనుగొని భారత దేశ కీర్తికి ప్రపంచానికి చాటాలని అన్నారు. ఉత్తమ సైన్సు నమూనాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్.ఐ ఐ.అనిల్ కుమార్, కో-ఆర్డినేటర్ జి.శ్రీనివాసులు, అకడమిక్ డీన్ జి.బ్రహ్మయ్య, సైన్సు టీచర్లు, ఎ.ఓ సురేష్ నాయుడు విద్యార్థులు,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నిధులు దుర్వినియోగంపై విచారణ



కొత్తపట్నం, మేజర్న్యూస్: కొత్తపట్నం గ్రామపంచాయతీ నిధులు 24 లక్షలు దుర్వినియోగంపై ఈనెల 10వ తేదీన ఎంపీటీసీ రామలింగం వెంకట రావు పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్‌పై కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారికి పంపడం జరిగింది. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు ఈఓఆర్ డి. వేణుగోపాల్ మూర్తిని విచారణ అధికారిగా నియమించారు. వాస్తవంగా ఈనెల 25వ తేదీన విచారణ జరగవలసి ఉండగా ఫిర్యాదు దారుడు హాజరు కాకపోవడంతో విచారణ వాయిదా వేశారు. శుక్రవారం గ్రామ సచివాలయంలో విచారణ చేయడం జరిగింది. విచారణలో 24 లక్షలు కు సంబంధించిన ఓచర్లు,బిల్ బుక్కులు, ఎం.బుక్కులు సక్రమంగా ఉన్నాయని పై నివేదికను డిపిఓ కు పంపించడం జరుగుతుందని ఈఓఆర్డి మూర్తి తెలియజేశారు. ఫిర్యాదు దారుడు చేసిన ఆరోపణలు నిజంగా సక్రమంగా లేవని విచారణలో ప్రాథమికంగా తేలింది. ఈ విచారణలో సర్పంచ్ మకాని శ్రావణి, పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.

## గుండమాలలో దర్జాగా కోడిపందేలు

కొత్తపట్నం, మేజర్న్యూస్ : మండలంలోని గుండమల గ్రామంలో సముద్ర తీరం న కోడిపందాలు శుక్రవారం నిర్వహించారు. కోడి పందాలతో పాటుగా లక్షల రూపాయలు గుండాట ,తాడాట కోతముక్క ఆటలు నిర్వహించారు. ఈ మధ్యకాలంలో గుండమాల గ్రామానికి చెందిన కోడిపందాలు నిర్వహించే వ్యక్తి నాయుడు బాబులు మరణించడంతో ఆయన జ్ఞాపకార్థంగా పెద్ద సంఖ్యలో కోడిపందాలు నిర్వహించారు. బంగారు రింగు పందెం నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతిగా ఇచ్చినట్లు సమాచారం.

## ఎస్‌డబ్ల్యూపిసి షెడ్లు పరిశీలన

కొమరోలు,మేజర్న్యూస్:మండల పరిధిలోని సూరవారిపల్లి, కొమరోలు గ్రామపంచాయతీలలోని ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లను శుక్రవారం స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి, ఈవోపీఆర్డి బ్రహ్మయ్య లు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ల నిర్మాణం జరిగి ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో వాడుకలో లేకపోగా, ప్రస్తుత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పేరుతో పూర్తిగా వాడుకలోకి తీసుకురావడానికి, తద్వారా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను, పరిసర ప్రాంతాలను పూర్తిగా శుభ్రపరిచి అక్కడ సెగ్రిగేషన్ జరిగి క్లాప్ మిత్రాల ద్వారా చెత్త నుండి సంపదను తయారుచేయడానికి పూర్తిస్థాయి ప్రణాళికతో ముందుకు పోతుందని, అందుకు అనుగుణంగా మండలంలోని అన్ని షెడ్లను శుభ్రపరిచి సిబ్బందిని చక్కబెట్టుకొని పనులను ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు. అలాగే షెడ్లు అన్నీ కూడా ఊరికి వెలుపల ఉండటం వల్ల కొంతమంది ఆకతాయిలు అసాంఘిక కార్యక్రమాలకు ఉపయోగించే అవకాశం ఉన్నందున, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ షెడ్ల వద్దా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఒకవేళ అటువంటి జరుగు తున్నట్లు ఎక్కడైనా గమనించినట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే ఇక ముందు అటువంటి జరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పల్లెలో సభ్యత్వం కార్డులు పంపిణీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాపిరెడ్డి పల్లి గ్రామంలో 10వ బూత్ నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చీకటి వెంకటసుబ్బయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యుద్ధప్రాతికతన పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మారం రెడ్డి నారాయణరెడ్డి, గిద్దా వెంకటే శ్వర్లు, పోతురాజు, మంగయ్య, మురహరి శ్రీనివాసులు, రావినూతల కిషోర్ కుమార్, పరశుపోగు సురేష్, బాలయ్య, పి.రోశయ్య, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.


## కుందేరు ఆక్రమణలపై రెవెన్యూ అధికారుల పరిశీలన



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ప్రాంతలో కుందేరు ఆక్రమిత భూములలో నిర్మించిన పలు ఇళ్లను శుక్రవారం రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ గోపికృష్ణ ఇంట్లో నివాసం ఉంటున్న వారి వివరాలను సేకరించి వారితో మాట్లాడారు. కుందేరు ఆక్రమణలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపట్టబోతున్న ప్రక్షాళనలో భాగంగా పలు ఇళ్లను పరిశీలించడం జరిగిందని తాసిల్దార్ అన్నారు. సేకరించిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు పంపించి వారి ఆదేశాలతో తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు. వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మృతి





చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. గురువారం రాత్రి మున్సిపల్ ఆఫీస్ ఎదుట పడివున్న 40 ఏళ్ల వ్యక్తి మృతదేహాన్ని చూసి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుని వద్ద ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో అసలు మృతుడు ఎవరు..? ఇక్కడికి ఎలా వచ్చాడు..? ఎలా చనిపోయి ఉంటాడనే విషయాలపై చుట్టుపక్కల ప్రజలను పోలీసులు ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి, మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇది ఎలా ఉండగా శుక్రవారం తెల్లవారుజామున రైల్వే స్టేషన్ ఎదురు సమీపంలో రోడ్డుపై మృతదేహం ఉండడంతో స్థానికులు ఆందోళన చెందారు. అయితే పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని విచారణ చేపట్టారు. మృతుడు నవాబుపేటకు చెందిన రవికు మార్‌గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే ఏకకాలంలో రెండు మృతి దేహాలు సమీప దూరంలో ఉండడం చీరాలలో కలకలంగా మారింది.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం క్రింద మండలంలోని అన్ని గ్రామాల్లోని నేటి నుంచి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వెయ్యనున్నట్లు పశువైద్య డాక్టర్స్ ప్రతాపరెడ్డి, రాంబాబు తెలిపారు. నాలుగు నెలలు దాటిన ప్రతి పశువుకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాను, అలాగే 4-8 నెలలు వయసు కలిగిన పెయ్య దూడలకు బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాను అందించునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మార్చి ఒకటో తేదీ నుండి 30వ తేదీ వరకు 30 రోజులు జరుగుతుందని తాళ్లూరు పశువైద్యశాల డాక్టర్ ప్రతాప్ రెడ్డి, గంగవరం తూర్పు గంగవరం పశు వైద్యశాల డాక్టర్ రాంబాబు తెలిపారు.

# వైభవంగా భద్రకాళి సమేత వీరభద్రుని కల్యాణం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: తర్లుపాడు గ్రామంలో వెంచేసి వున్న శ్రీ భద్రాకాళీ సమేత వీరభద్రుని ఆలయంలో ఆలయ సింగిల్ ట్రస్ట్ చైర్మన్ నేరెళ్ల సాంబశివరావు ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు, ఉభయ దాతలుగా నేరెళ్ల కుమార్ దంపతులు, నేరెళ్ల కార్తీక్ దంపతులు వ్యవహరించారు వేద పండితులు రవిశర్మ, రంగానాద శర్మ , ఆర్ ఎస్ శర్మ, కృష్ణశర్మ, సాయి మోహన్ ,భార్గవ్ శర్మ .మంత్రోశ్చరణ నడుమ శ్వాస్త్రోత్తంగా భద్రకాళీ, వీరభద్రస్వామివారి ప్రాశ స్త్యాన్ని వేద పండితులు భక్తులకు వివరించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చిన భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. దీంతో ఆలయంలో భక్తులకు ప్రసాద వితరణతో పాటు అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కల్యాణ మండపం లో ఏర్ప వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ దేవతా మూర్తుల అర్చకులు కల్యాణ ఘట్టం పూర్తి చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు పోలేపల్లి జనార్ధన్, వాడేల కృష్ణ ప్రసాద్, జవ్వాజి విజయ భాస్కర రావు,ఈర్ల వెంకటయ్య, కాళంగి శ్రీనివాసులు,వెన్నా రాజా రామ్ రెడ్డి, కొలగట్ల భాస్కర్ రెడ్డి, బేడుదూరి పుల్లయ్య, కొలగట్ల నారాయణరెడ్డి, కుందురు చిన్న కాసిరెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, కొసెట్టి రవి, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనారాయణస్వామి ఆదాయం రూ.27,95,012లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం మహాశివరాత్రి సందర్భంగా ఆదాయం 27,95,012 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. గురు, శుక్రవారంలలో హుండీల లెక్కింపు ఇతర ఆదాయ విరాళాలు దేవాదాయశాఖ అధికారి వి.ఉష పర్యవేక్షణలో ధర్మకర్త, ఇతర అధికారులు, ప్రముఖుల సమక్షంలో లెక్కింపు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాన హుండీల ద్వారా 16,86,692 దర్శన పూజా టికెట్ల విక్రయం ద్వారా 2,83,280 లడ్డుప్రసాదాలు అమ్మకంద్వారా 2,42,910 దేవస్థానం మహాప్రాకారం నిర్మాణానికి 1,07,717 శాశ్వత అన్నదాన పథకానికి 2,93,717 ఉభయదాతల విరాళాలు 1,80,696 మొత్తం 27,95,012 రూపాయలు వచ్చినట్లు గతసంవత్సరం కంటే 4,02,555 రూపాయలు అదనంగా వచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఇఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# లోక కల్యాణార్థం గాయత్రి మాత యజ్ఞం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని గాయత్రి మాత ఆలయం నందు మాఘమాస అమావాస్య సందర్భంగా గాయత్రి యజ్ఞం నిర్వహించటం వలన సద్బుద్ధి సత్ప్రవర్తన మానవతా విలువలు అభిమానాలతో అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ అమావాస్య సందర్భంగా యజ్ఞం నిర్వహిస్తున్నామని పూనూరు హనుమంత రెడ్డి తెలిపారు. అదేవిధంగా ప్రతి అమావాస్యకి పౌర్ణానికి గాయత్రి మాత యజ్ఞం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ యజ్ఞంలో పాల్గొనడం వలన మనకు ఉండేటువంటి అనారోగ్యం అలసత్వం మానసిక ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. యజ్ఞాలు చేయడం వలన చుట్టూ పరిసరాలు ప్రశాంత వాతావరణంలో నెలకొంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమర యోధులు ఉయ్యాల నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు విశ్రాంత లెక్చరర్ వీరారెడ్డి రంగారెడ్డి లింగారెడ్డి, లాయర్ అంజనీకుమార్, మీనిగె శివరంగారెడ్డి, వంగల లక్ష్మీ ప్రసూన అమ్మయ్య, నారాయణమ్మ, గాయత్రి మాత భక్తులు శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన భక్తులు పాల్గొన్నారు పాల్గొన్న భక్తులకు అల్పాహారం అందించారు.

# మనసు పెట్టి చదవితే ఉన్నత భవిష్యత్తు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మనసు పెట్టి ఏకాగ్రతతో చదివి పది పరీక్షలలో మంచి మార్కులు సాధించి ఉన్నత భవిష్యత్ రూపొందించుకోవాలని ఎబీసీ హైస్కూల్ ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వర రావు కోరారు. స్థానిక ఎబీసీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఫెల్ వెల్ (వీడ్కోలు సభ) నిర్వహించారు. కరస్పాండెంట్ టి.శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన సభను నిర్వహించారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ చదవు పట్ల ఆసక్తిని ఇష్టాన్ని పెంచుకుంటూ కృషి చేస్తే ఉన్నత స్థాయికి ఎదగ వచ్చని తెలిపారు. ఎబీసీ హైస్కూల్ కరస్పాండెంట్ టి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు పొందాలని కోరారు. నేర్చుకున్న విషయాలను నేర్పుగా సమర్థవంతంగా పరీక్షల లో ఎలా వ్రాయాలో వివరించారు. మనస్సు పనిచేసే తీరును మీలో మీరు మాట్లాడుకునే మాటలే.. మీ ఆలోచనలే మీ జీవితంగా రూపొందుతాయన్నారు. డైరెక్టర్ కె కాలేషా బాబు మాట్లాడుతూ సానుకూల దృక్పథంతో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకుని మార్కులు ఎలా సాధించాలో వివరించారు. చదవు పట్ల ఆసక్తిని ఇష్టాన్ని పెంచుకుంటూ కృషి చేస్తే ఉన్నత స్థాయికి ఎదగ వచ్చని తెలిపారు. ఎస్‌ఎలు చిన్నయ్య, కొండల రావు, వెంకట రావు, విక్రమ్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ టైలర్స్‌డే వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రపంచ టైలర్స్ డేను పురస్కరించుకుని తెలుగు మహిళ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జనని చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో నడపబడుతున్న ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కేంద్రంలో కుట్టుమిషన్ రూపకర్త విలియమ్స్ హౌవే చిత్రపటానికి టైలర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉచిత కుట్టుమిషన్ శిక్షణ పొందిన, ప్రస్తుతం శిక్షణ పొందుతున్న మహిళలు కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. మహిళలకు ఉచిత శిక్షణ అందించి, శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టుమిషన్లు అందజేసి జీవనోపాధి కల్పిస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డికి మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కేవలం శిక్షణ మాత్రమే కాకుండా, మహిళల ఆత్మస్థైర్యాన్ని పెంచుతూ, స్వయం ఉపాధికి వీలు కల్పిస్తూ తమ కుటుంబాలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ సభ్యులు, టైలరింగ్ మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ బడ్జెట్



వేమూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీ మాత్రమేనని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కుటమి ప్రభుత్వం కేటాయింపులు చేయలేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి,పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్ బాబు విమర్శించారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం దివాలా తీయించారని అంటూ రూ 33 లక్షల ఇరవై రెండు వేల 359 కోట్లు గా అంచనా బడ్జెట్ ఏ రకంగా ప్రవేశపెట్టారన్నారు.కేవలం అంకెల గారడీ బడ్జెట్ మాత్రమేనని ఎద్దేవా చేశారు. ఇన్ని లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు,సూపర్ సిక్స్ పథకాలకు కేటాయింపులు లేకపోవడం ప్రజలను మోసం చేయడమేనని అశోక్ బాబు విమర్శించారు.ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలైన రైతు భరోసా, తల్లికి వందనం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్, నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు రూ 1500 లు పథకాలకు బడ్జెట్లో ఎటువంటి కేటాయింపులు చూపలేదని అశోక్ బాబు తెలియజేశారు. కేవలం ప్రజలను మభ్యపెట్టి మోసగించే బడ్జెట్ మాత్రమేనని దీని ద్వారా ప్రజలకు ఒరిగేదేమీ లేదని అశోక్ బాబు విమర్శించారు.

## పంచాయతీ బడ్జెట్ ఆమోదం



దర్శి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కౌన్సిల్ అత్యవసర సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు చైర్‌పర్సన్ నారపుశెట్టి పిచ్చయ్య అధ్యక్షతన నగర పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశము నందు దర్శి నగర పంచాయతీ 2024- 25 సంవత్సరం సవరించిన బడ్జెట్, 2025 -26 ఆదాయం క్రింద రూ. 7,38,77,500లు, వ్యయముల క్రింద రూ.5,11,30,000లకు బడ్జెట్ గురించి చర్చించి ఆమోదించారు. సమావేశం నందు వైస్ చైర్మన్లు గర్నెపూడి స్టీవెన్, తలారి కోటయ్య, కమిషనర్ వై.మహేశ్వరరావు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గన్నవరం రోడ్డులో టైలర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా టైలర్లు జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి విష్ణు తేజ, డాక్టర్లు సాయి ప్రసాద్ విష్ణు వరుణ్ మరియు టైలర్లు గడ్డం ఖాయంపుడే టైలర్స్ ఖాసింబుడే టీఎన్‌జీ టైలర్, ఎస్‌కె టైలర్స్ కాలేషావలి, రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్యదర్శి గడ్డం మస్తానవలి, టైలర్స్ పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌పై విపక్షాలు, సంఘాలు స్పందన







ఒంగోలు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయి తొలి బడ్జెట్ దగా కోరు, దివాలా కోరు బడ్జెట్ అని కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా విమర్శించారు. దిశ లేని, పస లేని బడ్జెట్ ఇది. రాష్ట్రం గుల్ల, బడ్జెట్ అంతా డొల్ల. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారు. సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారు. ఇతర హామీలకు ఎగనామం పెట్టారని వెనుకబడిన ప్రకాశం జిల్లా కు బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం తీవ్రంగా విమర్శించారు. ఈ బడ్జెట్‌లో విజన్ లేదు, విజ్ఞం లేదు, కేవలం ఇంద్రజాలమే.మిషన్ లేదు మీనింగ్ లేదు కేవలం మహేంద్రజాలమేనని షేక్ సైదా ఎద్దేవా చేశారు.

**ప్రకాశం అభివృద్ధిని మరిచిన రాష్ట్ర బడ్జెట్**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి యస్.కె మాబు**

రాష్ట్ర బడ్జెట్లో వెనుకబడిన ప్రకాశం జిల్లా అభివృద్ధికి తగిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేశారని సిపిఐ(యం) జిల్లా కార్యదర్శి యస్.కె. మాబు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అత్యంత ప్రాధా న్యతకలిగిన వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేయడానికి 4 వేల కోట్లు అవసరమౌతాయని ప్రాజెక్టను ఇటీవల సందర్శించిన నీటిపారుదల శాఖామంత్రి ప్రకటించారు. తక్షణమే పరిశిలించి బడ్జెట్లో సవరణలు చేసి వెలుగొండ ప్రాజెక్టుకు 2వేలకోట్లు కేటాయించా లని డిమాండ్ చేస్తున్నాము. జిల్లాలోని గుండ్లకమ్మ, సంగమేశ్వరం, పాలేటిపల్లి, మొదలైన ప్రాజెక్టుల పనులు పూర్తిచేసేందుకు అవసరమైన నిధులు కేటా యించాలి. జిల్లాకు చెందిన దొనకొండ కారిడార్, కనిగిరి నిమ్జ్ ప్రాంతంలో మౌళిక వసతులు కల్పిం చేందుకు నిధులు కేటాయించాలి, పరిశ్రమలు నెలకొల్పేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఆంధ్రకేసరి యూనివర్శిటి భవన నిర్మాణాలకు, అన్నీ కోర్సులు ఏర్పాటుకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయించాలి. జిల్లా వెనుకబాటు నుండి. బయటప డేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని సిపిఐ (యం) జిల్లా కమిటి డిమాండ్ చేస్తున్నది.

**ప్రకాశం జిల్లాను దగా చేసిన బడ్జట్**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్. నారాయణ**

కూటమి ప్రభుత్వం తొలి పూర్తిస్తాయి బడ్జట్ ను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నేడు అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జట్ అంకెలు ఘనం-కేటాంపులు సంకుచితం అన్న చందంగా ఉన్నది. ప్రధాన్యాతా రంగాలకు కేటాయింపులు తక్కువ ఉన్నాయి. నీటి పారుదల రంగానికి 18,019కోట్లు అంకె పెద్దదిగానే కనపడుతుంది.కానీ రాష్ట్ర ప్రభుత్వం వ్యయం తో నిర్మిస్తున్న వెలిగొండకు 309కోట్లు కేటాంచడం ప్రకాశం జిల్లా ప్రజానీకాన్ని మోసం చేయడమే. రాష్ట్రంలో 4పారిశ్రామిక వాడల అభివృద్ధి చేస్తామని అందులో దొనకొండకు కూడా స్థానం కల్పించడం ఆశ కల్పించిన ప్పటికీ ఆచరణ అనుమానమే. ఆర్థిక శాస్త్రవేత్తలు, మేధాలు చెప్పిన కొటేషన్స్‌తో మాటల గారండి చేసినప్పటికి ప్రజలకు అర్థం కాదని కూటమి నేతలు భావిస్తే తెగిన గుణపాఠం చవిచూడక తప్పదని హెచ్చరిస్తున్నాం.తక్షణ బడ్జట్‌ను పునః సమీక్ష చేసి వెలిగొండ ప్రాజక్ట్‌కు నిధులు పెంచేవిధంగా జిల్లాలోని ప్రజాప్రతినిధులు కృషి చేయాలి. లేనిపక్షంలో జిల్లా ప్రజల ఆగ్రహం చవిచుడవలసి వస్తుంది.

**సూపర్ సిక్స్ హామీలను గాలికొదిలేసిన బడ్జెట్**

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు**

హామీలు, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయా ణం, మహిళల సంక్షేమం, నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ, తల్లి వందనం తదితర పథకాలకు ఎటు వంటి కేటాయింపులు లేవు అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంక టేశ్వర్లు తీవ్రంగా విమర్శించారు. వ్యవసాయ రంగంలో రైతులు పండించిన పంటలకు ధరల స్థిరీకరణ నిధికి రూ.3000కోట్లు కేటాయించాల్సింది ఉండగా,300 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. గతంలో దీపం పథకం కింద కోటి 55 లక్షల కనెక్షన్ ఇవ్వగా ఈ బడ్జెట్లో 90 లక్షలకు మాత్రమే కేటాయింపులు కేటాయించారు. ఎన్నికల్లో ఓటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చింది ముఖ్యంగా సూపర్ సిక్స్ దీపం పథకం జీరో వడ్డీలు మహిళలకు 1500 రూపాయలు తదితర అనేక హామీలను కోటం ప్రభుత్వం ఇచ్చింది కానీ ఈ బడ్జెట్లో ఫ్రీ బస్సు ఈ బడ్జెట్‌లో ఆ హామీల అమలుకు ఎటువంటి కేటాయింపులు కేటాయించలేదు.

**ముస్లింల సంక్షేమ పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు**

**- తెదేపా మైనారిటీ సెల్ రాష్ట్ర నేత హనీఫ్ ఖాన్**

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలోనే ముస్లింలు సంక్షేమ,సామాజిక,రాజకీయ,ఆర్థిక రంగాల్లో అభివృద్ధి చెందారని, ఆ కోవలోనే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి బడ్జెట్ లో మైనారిటీల సంక్షేమం కోసం రూ.5,434 కోట్లు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారికి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్ ఎం డి ఫరూక్ గారికి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (మైనారిటీ సంక్షేమ వ్యవహారాలు) శ్రీ ఎం.ఏ.షరీఫ్ గారికి తెదేపా మైనారిటీసెల్ రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ పఠాన్. హనీఫ్ ఖాన్ ఒక ప్రకటన లో కృతజ్ఞతలు తెలియ జేశారు.

**బడ్జెట్‌లో విద్యా శాఖకు అధిక ప్రాధాన్యత**

**- విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్**

రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖకు రూ 30 వేల కోట్లపై కేటాయించి ఆంధ్రప్రదేశ్లో విద్యార్థి యువతకు చేయబోతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కి ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ప్రతి ఒక్క విద్యార్థికి తల్లికి వందనం పేరు మీద 15 వేల రూపాయలు ప్రకటన చేయటం చరిత్రలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యార్థుల పట్ల ఆంధ్ర ప్రదేశ్ విద్యాభివృద్ధి పట్ల ఇంత చదవచోపటం చాలా సంతోషంగా ఉందన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు పదివేల కోట్లు పైన వెనుకబడిన సంక్షేమం శాఖకు 10000కోట్లు పైనే కేటా యించడం ద్వారా రాష్ట్రం విద్యార్థి యువత అభివృద్ధి చెందుతారన్నారు.ఏపి భారతదేశంలో చదువులో పోటీ పడే స్థాయికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు వస్తుందని రాయపాటి జగదీష్ తెలిపారు. యూనివర్సిటీలో కూడా నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్సీల అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించడం అభినందనీయం

### టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతి మల్లికార్జున

పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీల సంక్షేమానికి రూ.20,281కోట్లు నిధులు కేటాయించడం అభినందనీయమని నగర పంచాయతీ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతి మల్లికార్జున అన్నారు. ఎస్సీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని చెప్పారు. ఎస్సీల సంక్షేమం కోసం ప్రభుత్వం చూపిన ఆదరణ మరువలేనిదన్నారు. నిధుల కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు ఎస్సీల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కోనేరు పనులను పర్యవేక్షించిన నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక వాసవి కాంప్లెక్స్ లోని కోనేరు ను శుక్రవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, స్వామి సేవకుడు ఒగ్గు వెంకటరామయ్య, నాయకులు సామి రాజా తదితరులు పరిశీలించారు. కోనేరును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుని, ఆయా పనులను నాయకులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## లక్ష్మీకుమారికి ఘన సన్మానం



పంగులూరు, మేజర్ న్యూస్: ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందిస్తూ అందరూ మన్ననలు పొంది పదవీ విరమణ చేస్తున్న లక్ష్మీకుమారి సేవలు ఎనలేనివని ఎంపీడీవో కే స్వరూప రాణి అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేయుచున్న బాచిన లక్ష్మీ కుమారి శుక్రవారం పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి అధ్యక్షతన ఎక్స్ టెన్షన్ అధికా రులు, కార్యాలయ సిబ్బంది మరియు పంచాయితీ కార్యదర్శులు కుమారి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కుమారికి పూలమాల వేసి ఘనంగా శాలు వాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు తేళ్ళ నాగమ్మ, ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి, జడ్పీటిసి రాయిని ప్రమీల, టిడిపి మండల అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, గ్రామ నాయకులు రాయిణి వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలు చేపట్టిన డ్వామా పిడి



సంతమాగులూరు మేజర్ న్యూస్: జిల్లా డ్వామా అధికారులు శుక్రవారం మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు సంతమాగు లూరులో జరుగుతున్న ఉపాధి హామీ పనులు ఇంకుడు గుంతల కార్యక్రమం ఇతర జనరల్ పనులను పర్యవేక్షించారు రైతు వారి కుంటల ఆవశ్యకతను రైతులకు తెలియ జేశారు. వ్యర్థంగా పోయే నీటిని ఇంకుడు గుంతలు త్రవ్వడం ద్వారా భూమి పొరల్లోకి నీరు చేరే విధంగా ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా కూలీ లకు సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలియజేశారు. మండలానికి కేటాయించిన లేబర్ బడ్జెట్ను మార్చి 31వ తేదీ లోపు 100% పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్వామా పీడీ విజయలక్ష్మి, ఏ వి ఓ శోభన్ ప్లాంటేషన్ మేనేజర్ పివి కిరణ్ చీరాల ఏ పీ డి కోట నాయక్ ఏపీవో నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 2న ప్రారంభం కానున్న నూతన సర్కిల్ కార్యాలయం



పొదిలి, మేజర్‌న్యూస్: నూతన హంగులతో నిర్మించిన సర్కిల్ కార్యాలయం ఈనెల రెండవ తేదీ ఆదివారం ప్రారంభించడం జరుగుతుందని సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వివేమనలు ఈ ప్రారంభ కార్య క్రమంలో జిల్లా ఎస్పీఆర్ దామోదర్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని చెప్పారు. సర్కిల్ కార్యాలయం ప్రారంభం సందర్భంగా చేయనున్న ఏర్పాటులను సిఐ, ఎస్సైలు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్



పొదిలి, మేజర్‌న్యూస్ : స్థానిక నిర్మలా కాన్వెంట్, హై స్కూల్ నందు శుక్రవారం సైన్స్ ఫెయిర్ కార్య క్రమం నిర్వహించారు. ఈ సైన్స్ వేర్ కార్యక్రమానికి మాజీ విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరై విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను తిలకించారు. సైన్స్ డే ని ఉన్నతంగా నిర్వహించినందుకు పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ గ్రూప్, హెడ్‌మిస్ రాణి, ఉపాధ్యాయినీ ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిఆర్‌ఆర్‌లో నేషనల్ సైన్స్‌డే నిర్వహణ



కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం మరియు జీవశాస్త్ర విభాగ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.ఎం.రవికుమార్ విద్యార్థు లను ఉద్దేశించి ప్రసంగిస్తూ, విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. సైన్స్ ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో ఎంతగానో ఉపకరిస్తుందని, తద్వారా మానవజాతి ఎంతో పురోగతి సాధించిందని అభిప్రాయపడ్డారు. భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎన్.వి.శ్రీహరి విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవం విశిష్టతను, రామన్ ఫలితాన్ని తెలియజేశారు. 2047 నాటికి వికసిత్ భారత్ కలను సాకారం చేయడం కోసం, నూతన సైన్స్ ఆవిష్కరణలలో ప్రపంచంలోనే భారతదేశం ముందువరుసులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో

వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేంద్ర, భౌతిక శాస్త్ర అధ్యాపకులు కృష్ణ శర్మ,అధ్యాపకులు బి.కమల బాబు, డాక్టర్ పద్మావతి, ఏ.హనుమంతరావు, డాక్టర్ తిరుపతి స్వామి, డాక్టర్ అనూష, ఎం.జ్యోతి, కే.శ్రీనివాసులు, జీ.బ్రహ్మయ్య మరియు ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో వైభవంగా బెక్టాగన్ 2025 ఉత్సవాలు





బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో విలక్షణ సాంకేతిక విద్యా కేంద్రంగా వినుతికెక్కిన బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో బెక్టాగన్-2025 అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్ర, శనివారాల్లో 65కి పైగా సాంకేతిక, సాంస్కృతిక సాహిత్య, క్రీడావిభాగాలలో వివిధ పోటీలను జాతీయస్థాయిలో నిర్వహిస్తున్నారు. శుక్రవారం వివిధ విభాగాలకు సంబంధించి అనేక పోటీలలో 1200 మందికి పైగా వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం జరిగిన బెక్టాగన్-2025 ప్రారంభోత్సవ సభలో ఎం.ప్రసన్న బృందం ప్రార్థన గీతాన్ని ఆలపించారు. మేఘన భరతనాట్యం ఆహూతులను అలరించింది. ముఖ్యఅతిథి మోటుపల్లి ప్రసన్నకుమార్, గౌరవ అతిథి శైలజ వడ్లమూడి, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, కార్యదర్శి మానం నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి దొడ్డపనేని వెంకయ్యచౌదరి జ్యోతిప్రజ్వలన చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నజీర్ షేక్ మాట్లాడుతూ వివిధ కళాశాల నుంచి ఉత్సాహంతో వివిధ పోటీల్లో పాల్గొనటానికి వచ్చిన సాంకేతిక విద్యార్థులందరికి అభినందనలు తెలిపారు. నేటి యువతకి మంచి స్ఫూర్తిని, చక్కటి మార్గ నిర్దేశాన్ని అందించగలిగే విలక్షణమైన అతిథులు రావటం ఎంతో ఆనందదాయకమన్నారు. సమిష్టి సమన్వయంతో బెక్టాగన్ -2025ను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. బెక్టాగన్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ డి.నిరంజన్‌బాబు నివేదికను సమర్పించి, వ్యయ ప్రయాసలతో కూడిన ఈ కార్యక్రమాలను నిర్వహించడంలో తమ వెన్నంటే ఉండి, కావలసిన ప్రోత్సాహాన్ని అందిస్తున్న బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ యాజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. సాంకేతిక విద్యార్థులు ముఖ్యంగా ప్రారంభించు, స్ఫూర్తినివ్వు, ఆవిష్కరించు అనే సూత్ర ప్రాతిపదికతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని అన్నారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు సభను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపకరించే విభిన్నమైన విలక్షణ పోటీలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఇవి విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసి, ఉన్నత శిఖరాల వైపు పయనించటానికి దోహదపడి, విలువైన వజ్రాలుగా మార్చగలవని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. 1962లో స్థాపించిన బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ బాపట్ల పరిసర ప్రాంత ప్రజల విద్యా అవసరాలను తీర్చిందని, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల పురోభివృద్ధిలో విద్యాప్రదాత కీర్తిశేషులు ముప్పలనేని శేషగిరిరావు పాత్ర మహోన్నతమైందని, మరువలేనిదని కొనియాడారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ బెక్టాగన్ -2025 ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు ఉపయోగపడే ఎటువంటి కార్యక్రమాలకైనా తమ బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ముందుండి కావలసిన సహాయ సహకారాలను తప్పక అందిస్తుందని అన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రగతి పదం లో ముందుకు సాగి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని కోరారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోటుపల్లి ప్రసన్నకుమార్, చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, ఎన్ఎస్ఎల్ ఇండియా లిమిటెడ్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ జన్మభూమి, కర్మభూమి అయిన బాపట్లతో ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. కీర్తిశేషులు ముప్పలనేని శేషగిరిరావు నిశిత పరిశీలన, ఆలోచనాత్మక శక్తి, దూరదృష్టి ఆయనను ఎంతగానో ప్రభావితం చేశాయన్నారు. గౌరవ అతిథి శైలజ వడ్లమూడి, వైస్ ప్రెసిడెంట్, సెక్యూరిటీ, ప్రైవసీ, ఈపిఆర్ డిజిటల్ సప్లై చైన్ ప్రసంగిస్తూ ఆధునిక సాంకేతిక రంగంలో రాణించాలి అంటే పట్టుదల, పరిశ్రమలతో పాటు ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్ తప్పనిసరిగా ఉండాలని, ఇంజనీరింగ్ బ్రాంచ్ ఏదైనా నైపుణ్యం ఉన్న విద్యార్థులకు ఉపాధి అవకాశాలకు ఏమాత్రం కొరత లేదని స్పష్టం చేశారు.ఆధునిక సాంకేతిక విప్లవంలో సైబర్ సెక్యూరిటీ ప్రాధాన్యతను సోదాహరణంగా వివరించారు. తదనంతరం విచ్చేసిన అతిథులను బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ పాలకవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సంయుక్త కార్యదర్శి దొడ్డపనేని వెంకయ్య చౌదరి, కోకన్వీనర్లు డా. కె.రాజేంద్ర, వి.మల్లికార్జునరావు విచ్చేసిన సాంకేతిక విద్యార్థులకు తమ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం ఆంగ్ల విభాగాధ్యక్షులు డా. పి.వి. నాగమల్లేశ్వరరావు పర్యవేక్షణలో జరిగింది. వై.ఆశ్రిత ప్రియదర్శిని, డి.సాయిగణేష్ లు ఆసాంతం సభను సభారంజకంగా నిర్వహించారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు దొప్పలపూడి రామమోహనరావు, గెల్లి దిలీప్‌కుమార్, కొల్లా వీరయ్యచౌదరి, కొమ్మినేని హరిపద్మ ప్రసాదరావు వివిధ విభాగాల అధిపతులు, వివిధ సాంకేతిక కళాశాలల విద్యార్థులు,అధ్యాపక, అధ్యాపక సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు. శుక్రవారం సాయంత్రం వివిధ పోటీలలో విజేతలుగా నిలచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను, నగదు బహుమతులను బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ పాలకవర్గ సభ్యులు అందచేశారు. తదనంతరం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించడమే ప్రామాణికం: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మార్గ దర్శకాలు పాటించడమే ప్రామాణికం అన్నారు. అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిర్దేశించిన అంశా లలో పురోగతి లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. డిఆర్‌సి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరుపై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంపు పై నూరు శాతం లక్ష్యాలు చేరుకుని బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం సాధించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. 50,965 ఎకరాలలో ఉద్యాన పంటల సాగు జరుగుతుం దన్నారు. 46 వేల మంది రైతులు 15 రకాల ఉద్యాన పంటలను సాగు చేస్తున్నారన్నారు. బాపట్ల జిల్లాలో అదనంగా 237 ఎకరాలలో సాగు విస్తీర్ణం పెంచాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఆ లక్ష్యాలను చేరుకోవడంతో బాపట్ల జిల్లా రెండో స్థానంలో నిలిచిందన్నారు. 7,700 మంది మిర్చి రైతులకు మిర్చి పంటలపై అవగాహన కల్పించి, ముందస్తు జాగ్రత్త చర్యలపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. రైతులను చైతన్య పర్చాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలన్నీ 5 స్టార్ ర్యాంకులు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు జిల్లాలో 1,430 పాఠశాలలు ఉండగా 18 అంశాలలో పరిమితులను ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. విద్యాబోధనతోపాటు మౌలిక సదుపాయ కల్పనలో అన్ని పాఠశాలకు 5 స్టార్ ర్యాంకింగ్ ఉండాలన్నారు. నాలుగు స్టార్ ల ర్యాంకింగ్ పొందిన పాఠశాలలు జిల్లాలో 150 ఉన్నాయన్నారు. మిగిలినవి ఆ స్థాయిలోకి చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. అపార్ ఐడి నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా 14వ స్థానంలో నిలిచిందన్నారు. విద్యార్థుల నమోదు వేగంగా పెంచాలన్నారు. మాతృ మరణాల నివార ణకు వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 2024 సంవత్సరంలో 43.14% మాతృ మరణాలు జిల్లాలో నమోదు కాగా, శిశు మరణాలు 4.31 శాతం నమోదు అయ్యాయన్నారు. మాతృ, శిశు మరణాల నివార ణపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. డెంగ్యూ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ కేసులు నమోదు కాగానే తక్షణమే ఆ ప్రాంతా లలో పారిశుధ్య కార్యక్రమా లను మరింత విస్తృతం చేయాలని ఆదేశిం చారు. 643 హెల్త్ పింఛన్ల విచారణ పూర్తి కాగా 340 మందికి ధ్రువీకరణ పత్రాలు ఇచ్చామని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. దివ్యాంగుల పింఛన్ పొందేవారు 24,000 మంది ఉండగా, 16 వేల మంది పింఛన్లను విచారించి ధ్రువీకరించామన్నారు. ఈ సమావేశంలో సి పి ఓ శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఏపివిపి కోఆర్డినేటర్ డాక్టర్ శేషు కుమార్, ఉద్యానవన శాఖ ఏడి జెన్నమ్మ, పరిశ్రమల శాఖ జిఎం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.






### నారాయణ సిఓ, ఒలంపియాడ్‌లో

## సైన్స్ దినోత్సవ వేడుకలు

**అబ్బురపరిచిన విద్యార్థులు సైన్స్ ప్రదర్శనలు**

**తిలకించిన తాలూకా సిఐ అజయ్‌కుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: లాయర్‌పేటలోని నారాయణ సిఓ, ఒలంపియాడ్ స్కూలులో శుక్రవారం సైన్స్ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు తాలూకా సిఐ కె.అజయ్‌కుమార్, నారాయణ స్కూల్స్ ఏజిఎం నర్రావుల పెద్దిరెడ్డి, నారాయణ సిఓ అండ్ ఒలంపియాడ్ స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్ నాగూర్‌వలి విద్యార్థినీ, విద్యార్థులు తయారు చేసిన ఎనర్జీ-ఫిజిక్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ- కెమిస్ట్రీ, అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రీస్- బయాలజీ, ట్రాఫిక్ అండ్ ఎడ్యుకేషన్- సోషల్, మ్యాథమెటిక్స్ మోడలింగ్- మ్యాథ్స్, లిటరేచర్ ప్రయోగాలను పరిశీలించారు. విద్యార్థులకు చదువులతో పాటు వారిలో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మకత అంశాలను వెలికితీయడంలో నారాయణ సిఓ అండ్ ఒలంపియాడ్ ముందంజలో ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ప్రకాశం జిల్లా నారాయణస్కూల్స్ ఏజిఎం పెద్దిరెడ్డి, ప్రిన్సిపాల్ సయ్యద్ నాగూర్‌వలి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణే లక్ష్యం: సంజయ్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజల సుఖ సంతోషాలను దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణయే ప్రధాన ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని, ఇందు కోసం యువతీ యువకులు శక్తి వంచన లేకుండా పని చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్షప్రీతం దేవ్‌కుమార్ అన్నారు. స్వచ్ఛభారత్ లో భాగంగా యువజన సర్వీసులు - క్రీడా విభాగం మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాలలో పారిశుధ్య పనుల నిర్వహణపై కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా

**ఏ.కే.యూ ఎన్.ఎస్.ఎస్ విద్యార్థుల స్వచ్ఛ భారత్**



ఉంచుకున్నప్పుడే ప్రజలు ఆరోగ్యవంతంగా జీవించేందుకు అవకాశం కలుగుతుందని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ ఆర్‌డి విభాగం ప్రతినిధి సంజయ్‌కుమార్ అన్నారు. ఆర్.టి.సి. డిపో, మార్కెట్ ప్రాంతా లలో ఎస్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని 120 కిలోలకు పైగా చెత్తా చెదారాన్ని, ప్లాస్టిక్ వస్తువులను, ఇతర వ్యర్థ పదార్థాలను సేకరించి తరలించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం హైదరా బాదు కేంద్ర కార్యాలయం పర్యవేక్షకులు ఎన్.శ్యేదానాయక్, ఎస్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు టి.రాజేంద్రబాబు, కే.రవి తేజ, పి.నీలిమ, కె.రాజ్‌కుమార్, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్యలో జాతీయ సైన్స్ దినోత్సవం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం భీమావారి పాలెం శ్రీ చైతన్య పాఠశాల నందు జాతీయ సైన్స్ దినోత్సవం ముఖ్య అతిథిగా ఏరియా వైద్యశాల సూపరిండెంట్ కె.సిద్ధార్థ ప్రారంభించారు. విద్యార్థులు విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన అనేక ప్రాజెక్టులను, లైవ్ డెమోలను, మోడల్స్ను ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషను ఆయన శుక్రవాము తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అవగాహన, పరిశీలనా శక్తి, ఆలోచన వైవిధ్యం ఈ ప్రాజెక్టుల ద్వారా తెలుస్తుందని అన్నారు. విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ మాధురి, పాఠశాల ఏజీఎం అంజయ్య, రీజనల్ ఇంచార్జ్ అప్పాజీ, విజయ్ కుమార్, రవికుమార్, అనూష, వంశి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ప్రతిభకు సైకిల్ ప్రధానం చేసిన యడ్ల సత్యవతి



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా బాపట్ల మున్సిపల్ హై స్కూల్ లో జరిగిన సివి రామన్ సైన్స్ క్లబ్ వారు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పోటీలలో బాపట్ల రెల్లి కాలనీ మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ కు చెందిన ఐదవ తరగతి విద్యార్థిని ఎం హర్షవర్ధని మొదటి బహుమతి సాధించారు. ఆ విద్యార్థికి దాత, స్థానిక ఏవిఎ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు యడ్ల సత్యవతి, ఉప జిల్లా విద్యాశాఖ అధికారి కె.సురేష్ ఎంఈఓ లు ఎస్ నిరంజన్, ప్రసాదరావు చేతుల మీదగా సైకిల్ను బహుమతిగా అందజేయటం జరిగినది. ఈ నాగవర్ధన్ మున్సిపల్ హై స్కూల్ హెచ్ఎం రాజశ్రీ, రెల్లి కాలనీ ప్రధానోపాధ్యాయులు పి చంద్రశేఖర్, స్నేహలత, పురం వెంకట సాంబశివరావు సురేష్ పాల్గొన్నారు.

## నూరు శాతం సబ్సిడీతో ఉద్యాన పంటలకు ప్రోత్సాహం



అద్దంకి, మేజర్న్యూస్: అర్హులైన రైతులకు నూరు శాతం సబ్సిడీతో ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తున్నట్లు డ్వామా పీడీ ఏ.వి.విజయలక్ష్మి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం సాయంత్రం అద్దంకి, కొరిశపాడు మండలాల్లోని గ్రామాల క్షేత్రసహాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పీడీ మాట్లాడుతూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న అద్దంకి నియోజకవర్గంలో పనిచేసే సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దన్నారు. క్షేత్రసహాయకులు అపోహలు వీడి, సమర్థంగా పని చేయాలన్నారు. ప్రతి కూలీకి కనీస వేతనం రూ300లు అందేలా చూడాలని, 100రోజుల పని దినాలు కల్పించాలన్నారు. మార్చి నెలాఖరు నాటికి నిర్దేశించిన లక్ష్యాలను అందుకోవాలని సూచించారు. వ్యక్తిగత, సామూహిక పంటకుంటల ఏర్పాటుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి గ్రామానికి పది కన్నా తక్కువ కాకుండా పంట కుంటలే లక్ష్యంగా మార్గదర్శకాలు రూపొందించుకోవాలన్నారు. నాగులపాడు, గోపాలపురం, చక్రాయపాలెం, పేరాయపాలెం గ్రామాల క్షేత్రసహాయకుల్ని అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.సింగయ్య, శ్రీనివాసనాయక్, జిల్లా విజిలెన్స్ అధికారి శోభన్, ఉద్యానశాఖాధికారి ఎస్.దీప్తి, ఏపీవోలు గాయత్రిలక్ష్మి, ఐఎస్ఎన్. కోటేశ్వరి లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రామకృష్ణ పాఠశాలలో సైన్స్‌డే



రేపల్లే, మేజర్న్యూస్:పాఠశాలలో విద్యాభ్యాసం అంటే కేవలం తరగతి గదికి పరిమితమై వినడం, చూడడం కాకుండా, స్వయంగా చేయడం ద్వారా ఎక్కువ విషయ అవగాహన ఉంటుందని రామకృష్ణ పాఠశాల కరెస్పాండెంట్ కుర్ర అవర్ల అన్నారు. శుక్రవారం స్థానిక చలపతిరావు ఎడ్యుకేషనల్ సొసైటీ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు నేషనల్ సైన్స్ డే సందర్భంగా సర్ సి.వి రామన్ స్మరణలో,సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాలలోని విద్యార్థిని,విద్యార్థులు ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్స్, ఎర్త్క్వాక్ అలారం, డిస్పెన్సర్ ఆఫ్ వాటర్,యాంటీ ఫైర్, హైడ్రాలిక్ క్రేన్, అబ్స్టాకల్స్ ఐడెంటిఫైయింగ్ రోబోట్, ఆటోమేటెడ్ ఇరిగేషన్ సిస్టం, ఆటోమేటిక్ ఫైర్ స్టాపర్, ఆక్వా వెంచర్, హ్యూమన్ బ్రెయిన్ అండ్ హార్ట్ మోడల్స్, వాటర్ ట్యాంక్ అలారం, ఎలక్ట్రిక్ లిఫ్ట్, సోలార్ ఎనర్జీ, వంటి పలు రకాల ప్రాజెక్ట్ మోడల్స్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అవర్ల మాట్లాడుతూ స్వయంగా తయారు చేసిన ప్రాజెక్ట్ గురించి మాట్లాడటం వలన విద్యార్థినీ విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయని సైన్స్ అవగాహన వల్ల మూఢ నమ్మకాల నుండి దూరం అవుతారని అందువలన ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థినీ విద్యార్థుల్లో అవగాహన శక్తి,విజ్ఞానం, కొత్త విషయాలు నేర్చుకోవాలనే ఆసక్తి,మరింత పెరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 'టైలర్స్ డే' వేడుకల్లో కృష్ణకిషోర్‌రెడ్డి



గిద్దలూరు, మేజర్న్యూస్: పట్టణంలోని షాదీఖానా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన టైలర్స్ డే కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి శరీర ఆకృతికి తగ్గట్టు అందంగా బట్టలు కుట్టి, సమాజంలో గౌరవాన్ని, హుందాతనాన్ని పెంచేది కేవలం టైలర్స్ మాత్రమే అన్నారు. తెలుగుదేశం హయాంలో శిక్షణా టైలర్స్ కు శిక్షణా తరగతులను ఏర్పాటు చేసి మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ నేర్పించి వారికి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణి చేయటం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా టైలర్స్ ను, మహిళలకు ప్రోత్సాహం అందించే విధంగా ట్రైనింగ్ సెంటర్ లు ఏర్పాటు చేసి కుట్టు మిషన్లు పంపిణీ చేసేందుకు, టైలర్స్ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు పందిళ్ళపల్లి శ్రీనివాసులు, పట్టణ కౌన్సిలర్లు బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, లోక్కు రమేష్ కబిల్లా రమేష్, టీడీపీ నాయకులు మండ్ల శ్రీనివాసులు, బోయిలపల్లి కిషోర్, స్వామి గుండమయ్య, రఫీ, షాదిక్ బాషా, రమణ, మల్లికార్జున, రంగస్వామి, హుస్సేన్ పీరా, రాము టైలర్, రాజా టైలర్, తిమ్మారెడ్డి గుడిసె బాషా, హబీబ్ మహిళా టైలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇలియాస్ హెూ పుట్టినరోజు వేడుకలు



భట్టిప్రోలు,మేజర్న్యూస్: భట్టిప్రోలు మండల దర్జీల ఆధ్వర్యంలో కుట్టుమిషన్ సృష్టికర్త ఇలియాస్ హెూ పుట్టినరోజు(టైలర్స్ డే)వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సాయిబాబా దేవాలయ ఆవరణలో మండల దర్జీల అసోసియేషన్ అధ్యక్షులు (ప్రిన్స్ టైలర్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో శుక్ర వారం కుట్టు మిషన్ సృష్టికర్త ఇలియాస్ హెూ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సయ్యద్ ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు వేల్పూరి నాగేశ్వరరావు లు మాట్లాడుతూ ఇలియాస్ హెూ కుట్టుమిషన్ కనిపెట్టి అనేకమందికి జీవనోపాధిని కల్పించాలని అటువంటి మహోన్నత వ్యక్తి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవటం తమ విధి అని పేర్కొన్నారు.రెడీమేడ్ దుస్తులు మార్కెట్లో విచ్చలవిడిగా వచ్చిన నేపథ్యంలో కుట్టుమిషన్ కు పని లేకుండా పోయిందని,ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకొని 50 ఏళ్లకే పింఛన్,కుట్టుమిషన్ పరికరాలకు ఆర్థిక సాయం అందించాలని వారి కోరారు.ఈ కార్యక్రమంలోఇస్మాయిల్,నాగేశ్వరరావు,పి నాగేశ్వరరావు,భార్గవి, మహమ్మద్ అనీఫ్ నాగిసెట్టి సుబ్బారావు,శిరీష,ప్రసాద్ మండల పరిధిలోని టైలర్లు పాల్గొన్నారు.

# ప్రగతి టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల పట్టణ ప్రగతి టైలర్స్, వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయములో శుక్రవారము ఉదయం టైలర్స్ పతాక ఆవిష్కరణ చేసి టైలర్స్ డే సృష్టికర్త కోట మల్లికార్జున స్వామి, కుట్టు మిషన్ సృష్టికర్త ఇలియాస్ హెూగా చిత్రపటము లకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కె అల్లాబక్షు మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ సౌకర్యము, విద్యుత్ సబ్సిడీ, టైలరింగ్ మెటీరియల్ సబ్సిడీ, బీదవారికి ఇళ్ల స్థలములు ఏర్పాటు చేసి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. బాపట్ల జిల్లా గౌరవ అధ్యక్షులు అలపర్తి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సుందర్ రావు, కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మొదుగుల భాస్కరరావు, టైలర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఎస్.కె అస్మత్ వలి, మౌలా సాహెబ్, పొన్నాడ శ్రీనివాసరావు, అసోసియేషన్ సభ్యులు, దర్జీ సోదరీమణులు హాజరైనారు.

## టిడిపి సభ్యత్వం కార్డుల పంపిణీ



హనుమంతునిపాడు, మేజర్న్యూస్: మండలం హనుమంతుని పాడు పంచాయతీలో 24వ బూత్ తెలుగుదేశం సభ్య త్వ కార్డులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ సభ్యులు ఉడుముల సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్డు వలన ఇన్సూరెన్స్ పొందవచ్చు అలాగే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుం దని 1983 నుంచి అన్న ఎన్టీఆర్ పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు కార్యకర్తలకు అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని గర్వంగా చెప్పుకోవచ్చు అని అన్నారు. కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి ముర హరి నరసయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు తాతిరెడ్డి వీర నారాయణ రెడ్డి బూత్ ఇంచార్జ్ గంటా హరనాద్ రెడ్డి, వైస్ సర్పంచ్ యువ నాయకులు కత్తి కిషోర్, చిన్నపరెడ్డి వెంకటస్వామి పాల్గొన్నారు.

## దేవస్థానం ఈఓకు వేదపండితుల ఆశీర్వాదం



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబుకు మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజే శారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడు తూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సూచనలు ఆదేశాల మేరకు దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అధ్వర్యంలో మహాశివరాత్రి 67వ సప్తాహ్నిక వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉత్సవాలను విజయవంతం చేయడానికి సహకరించిన పోలీసు అధికారులు సిబ్బందికి, దేవాదాయ అధికారులకు, దేవస్థానంల సిబ్బందికి, రెవెన్యూ, పంచాయతీరాజ్, వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బందికి భక్తుల కు, ప్రజలకు ప్రతిఒక్కరికీ ప్రత్యేక కృత జ్ఞత అభినందనలు తెలుపుతున్నట్లు ఇఓ శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు.

# నేటి నుంచి కొత్త చలానా అమలు: ఎస్పై కె.మాధవరావు



హనుమంతునిపాడు, మేజర్న్యూస్: పెరిగిన ట్రాఫిక్ కొత్త చలానాలు అమలులోకి వస్తున్నందున ప్రజలందరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, తమ వాహనాలకి సంబంధించిన ఉపయోగంలో ఉన్న డాక్యుమెంట్స్ అన్నీ కలిగి ఉండాలని ఎస్సై కె మాధవరావు అన్నారు, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఎవరు కూడా పెరిగిన చలానాల బారిన పడవద్దని, ప్రతి వాహనదారుడు పోలీస్ వారికి సహకరించాలని తెలియపరిచారు. హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడిపినందుకు 135 రూపాయలు ఉండగా, ప్రస్తుతం రూ.1000 రూపాయలు, అదేవిధంగా అన్నిరకాల చలానాలు పెరిగినాయి.) లైసెన్స్, రిజిస్ట్రేషన్, భీమా డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని,హెల్మెట్, సీటు బెల్టు ధరించాని, మద్యం తాగి డ్రైవింగ్ చేయడం చేయకూడదు. వాహనదారులు కేంద్ర మోటార్ వెహికల్ చట్టం గురించి తెలుసుకోవడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం చాలా ముఖ్యమని, ఇది రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి సహాయపడు తుందన్నారు. అందరూ కూడా అమెండ్మెంట్ అయిన వాహన చట్టాన్ని గౌరవిస్తూ, అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, జరిమానాల బారిన పడకుండా ఉండాలని ప్రకాశం జిల్లా పోలీసులు ప్రజలను కోరారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు సెక్టార్ సమావేశం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అంగన్వాడీ కార్యకర్తల సెక్టార్ సమావేశం శుక్రవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని వి.ఆర్.నగర్ అంగన్వాడీ కేంద్రం నందు నిర్వహించారు. ముందుగా ఐసిడిఎస్ సూపరవైజర్ దేవకృపావరం అంగన్వాడీ కేంద్రాల నెల వారీ నివేదికలు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా సూపరవైజర్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది సమయపాలన పాటించి కేంద్రాలను బలోపేతం చేయడానికి కృషిచేయాలని అదేవిధంగా రికార్డులు సక్రమంగా నిర్వహించి గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకంపై అదేవిధంగా పోషక పదార్థాలు, చిరుధాన్యాలు తీసుకోవడం వలన ఉపయోగాలు వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం కిట్లు సకాలంలో పంపిణీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన జ్ఞానజ్యోతి శిక్షణలో సూచించిన ప్రకారం అంగన్వాడీ కేంద్రాల్లో అమలు చేసి పిల్లల భవిష్యత్తుకు విద్య, ఆరోగ్యపరంగా మంచి పునాది వేయాలని కేంద్రాల నిర్వాహణలో నిర్లక్ష్యం విడనాడాలని తెలిపారు.

## విద్యాభివృద్ధికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయురాలు కోట అంజమ్మ



అద్దంకి, మేజర్‌న్యూస్: మూడు దశాబ్దాల పాటు విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన ప్రధానోపాధ్యా యురాలు కోట అంజమ్మ అభినందనీయురాలు అని రోటరీక్లబ్ బాధ్యులు అన్నారు. శనివారం ఉద్యోగ విరమణ సందర్భంగా ఎన్టీఆర్ నగర్ ప్రాథమిక పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమంలో ఆమె సేవల్ని పలువురు వక్తలు కొనియాడారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని మరింత సేవ అందించాలని అన్నారు. అనంతరం చప్పిడి వీరయ్య-అంజమ్మ దంపతుల్ని సత్కరించి జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో ఎంఇఓ 2 బి. సుధాకరరావు, సర్వేశ్వరావు, బాబురావు, కరి రామయ్య, పాఠశాల ఉపాధ్యాయినులు, శైలజ, జీవన జ్యోతి, సీతాదేవి, రోజరాణి, రేణుకా దేవి, సువర్ణ, రోటరీ ప్రముఖులు డాక్టర్ ఫణింద్ర బాబు, ఊటుకూరు రామకోటేశ్వరావు, పువ్వాడ రామకోటేశ్వరావు, బి వి కృష్ణా రెడ్డి, చిన్ని మురళీ కృష్ణ, మలాది శ్రీనివాసరావు, చుండూరి మురళీ సుధాకరరావు, పి ఎల్ వి నరసింహారావు, స్థానిక కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు, దాత గోవిందు, నర్రా శ్రీలక్ష్మి, శివకుమారి, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పార్శిళ్లపై నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం లో గల ఆర్టిసి కొత్త బస్టాండ్ లో ఏపీఎస్ఆర్టీసీ పార్సెల్ సర్వీస్ కార్యాలయం ఎదురుగా ఎండలో పడవేస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విలువైన వస్తువులు ఉంటాయని వాటికి నష్టం వాటిల్లె అవకాశం ఉన్నందున ఆర్టీసీ సిబ్బంది రవాణా చేయు పార్సిల్స్ పట్ల తగు జాగ్రత్తలు తీసుకొనుటకు ఆదేశాలు ఉన్నతాధి కారులు ఇవ్వాలని తెలియజేశారు వినియోగదారులు.

# పదవీ విరమణ చేసిన వారిని సన్మానించిన అడిషనల్ ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: అంకిత భావంతో పోలీసు శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలాఖరున పదవీ విరమణ పొందిన జూనియర్ అసిస్టెంట్ గా బాపట్ల డిపిఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మువ్వ సాయిబాబా ను,బాపట్ల ఏఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పాతూరి వీరస్వామి ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందచేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధతతో విధులు నిర్వహించి పోలీసు శాఖకు విశేష సేవలు అందించి శుక్రవారం పదవి విరమణ పొందుతు న్నందున పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పదవి విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని కుటుంబంతో ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. పదవీ విరమణ పొందిన వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పదవీ విరమణ పొందినప్పటికీ మీరు పోలీస్ కుటుంబ సభ్యులేనని, ఎలాంటి సమస్య ఉన్నా, ఎప్పుడైనా తమ దృష్టికి తెస్తే పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఏవో శ్రీనివాసరావు, ఏఆర్ డి.ఎస్.పి విజయ సారధి, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఇతర పోలీసు అధికారులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సుగుణరావుకు పదవీ విరమణ అభినందన సభ



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణ సాహితి సాంస్కృతిక సేవా రంగ సంస్థల ఆధ్వర్యంలో గ్రంథ పాలకుడు చండూరు సుగుణ రావు పదవీ విరమణ అభినందన సభ శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా గాడేపల్లి దివాకర్ దత్తు వ్యవహరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన దండు జయప్రకాష్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ సుగుణ రావు గ్రంథాలయానికి కాక సమాజంలో అందరికీ మంచి స్నేహితుడు అని వారి కృషితోనే కొరిసపాడు లో నూతన గ్రంథాలయ భవనమును నిర్మించుకున్నామని, వారు ఉద్యోగ బాధ్యతల పట్ల నిబద్ధతకు మారుపేరని అన్నారు. ఉబ్బా దేవ పాలన మాట్లాడుతూ అద్దంకిలో గ్రంథాలయం చీకటి గదిలో ఉన్నప్పటికీ రీడర్స్ ను గాని బుక్స్ ను గాని అభివృద్ధి చేయుటలో సుగుణ రావు కృషి ప్రత్యేకమైనదని, ఎంతో సామ్యుడని అన్నారు. చుండూరు సుగుణ రావు మాట్లాడుతూ అందరి సహకారం వల్లనే 31 సంవత్సరాలు ఎలాంటి రిమార్కు లేకుండా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాన న్నారు. అద్దంకిలో నూతన గ్రంథాలయ భవనమునకు కూడా నా వంతు పాత్ర నిర్వహించానని భవిష్యత్తులో కూడా గ్రంథాలయమునకు సంబందించిన సర్వీసు చేస్తూ కుల మతాలకు అతీతంగా విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడతానని అన్నారు. పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ ఈరోజు కూడా మినిస్టర్ గారి పిఎ ఫోన్ చేసి గ్రంథాలయం గురించి మాట్లాడారని త్వరలో అద్దంకిలో నూతన గ్రంథాలయ భవనానికి రవికుమార్ ఆధ్వర్యంలో శంకుస్థాపన జరగనున్నదని అందుకు అందరి కృషి కారణమని త్రిమూర్తులు అన్నారు. అన్ని సంఘాలు, బంధుమిత్రులు సుగుణ రావు నిర్మలాదేవి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్వాన్ జ్యోతి చంద్రమౌళి , రిటైర్డ్ జెసి పేరయ్య, తాళ్లూరి బాబురావు, కాసు ఆదిలక్ష్మి, వసుంధర దేవి, పివి సుబ్బారెడ్డి, సురేందర్ రెడ్డి, శేషిరెడ్డి, మంద జోసెఫ్, మంద చిన సుబ్బారావు, అనిల్ కుమార్ సూరి, మోటార్ వర్కర్స్ యూనియన్ సభ్యులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో ఉన్నారు.

# జేమ్స్ ఇ.ఎం స్కూలులో జాతీయ విజ్ఞాన దినోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకే సైన్స్ ఎక్స్పో నిర్వహించామని అన్నారు జేమ్స్ హై స్కూల్ డైరెక్టర్ ఆదెళ్ల విజయ్ కుమార్. బాపట్ల పట్టణం శృంగార పురం జేమ్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ శుక్రవారం సైన్స్ ఎక్స్పో నిర్వహించారు. స్కూల్ విద్యార్థులు రెండో తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు వివిధ అంశాలపై ప్రాజెక్టులు చేసి ప్రదర్శనగా ఉంచి తోటి విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రాజెక్ట్ అంశంపై క్షుణ్ణంగా వివరించారు. విద్యార్థుల ప్రతిభ ను చూసి తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యాన్ని అభినం దనల. ఈ సందర్భంగా జేమ్స్ స్కూల్ డైరెక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకే సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నామని సైన్స్ దిగ్గజం సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ యొక్క సంచల నాత్మక ఆవిష్కరణ 1928 న వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన దినోత్సవం మా పాఠశాలలో ఘనంగా జరుపుకుంటామని ఈ ఆవిష్కరణ రామన్ కు 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని సంపాదిం చిపెట్టింది, శాస్త్రాలలో నోబెల్ గెలు చుకున్న మొదటి భారతీయుడిగా ఆయన నిలిచారని తెలియజేశారు.ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఉత్సాహంగా, అంతర్దృష్టితో జరిగిందన్నరు. రోజువారీ జీవితం లో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను, సమాజంలో శాస్త్రీయ స్వభావాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని హైలైట్ చేయడా నికి ఈ కార్యక్రమం. ప్రపంచానికి శాస్త్రవేత్తలు, పరిశోధకు లు, విద్యావేత్తల సహకారాన్ని నొక్కి చెబుతూనే విద్యార్థుల లో ఉత్సుకత, విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు.

# యువతకు మార్గ దర్శకులు సి.వి.రామన్



దర్శి, మేజర్‌న్యూస్: యువత కు మార్గదర్శికులు సి.వి.రామన్ అని ఆయన అడుగు జాడలలో నడిచి ఉన్నత శిఖరాలు ను అధిరోహించాలని తహసీల్దార్ శ్రావణ్ కుమార్ కోరారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం(నేషనల్ సైన్స్ డే)ను స్థానిక తహశిల్దారు కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీఎగ్జికూటివ్ మెంబరు, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ దరిశి ఏరియా కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తహశిల్దారు శ్రావణ్ కుమార్, డిప్యూటీ తహశిల్దారు వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తహశిల్దారు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, భారత దేశంలో ప్రతి సంవత్సరం సైన్స్ డే ను ఫిబ్రవరి 28న జరుపుకుంటామని, 'రామన్ ఎఫెక్ట్'ను కనిపెట్టిన చంద్రశేఖర వెంకట రామన్ సర్ సీవీరామన్ 28-02-1928న భౌతిక శాస్త్రంలో తన పరశోధనా ఫలితాన్ని ధృవపరచుకున్నాడని,ఆయన పరిశో ధన ఫలితాన్ని ధృవపరిచిన రోజు గావున,ఈ రోజును "నేషనల్ సైన్స్ డే"గా జరపుకుంటామని తెలిపారు. డీటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనాటి విద్యార్థులకు రామన్ మంచి ఆదర్శప్రాయులని తెల్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరిటాల శ్రీనివాసులు,వీఆర్వోలు మురళి, సాయి, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాలలో సైన్స్‌డే వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండ లంలోని మండల పరిషత్ ప్రాథమికో న్నత పాఠశాల చిన్న దోర్నాల పాఠశాల నందు జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సైన్స్ టీచర్ కెజియా రాణి విద్యార్థుల ద్వారా రకరకాల సైన్స్ ప్రాజెక్టను చేయించి పాఠశాల నందు ఎక్స్పో చేయడం జరిగింది. విద్యార్థులలో నైపుణ్యంను వెలికి తీస్తూ విద్యార్థుల ద్వారా ప్రాజెక్టను తయారు చేయడానికి కృషి చేసిన కెజియా రాణి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండ్ల శ్రీనివాసులు, చైర్మన్ సుబ్బారావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలి: అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అన్న రాంబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువును కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ప్రణాళికలు రూపొందించుకొని ముందు కు వెళ్లాలని సూచించారు. అదేవిధంగా విద్య చెప్పిన గురువులకు తల్లిదండ్రుల కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ డే వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని చైతన్య పాఠశా లల జాతీయ సైన్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపా ధ్యాయుకే రవీంద్ర బాబు అధ్యక్షతన జరిగి నీ కార్యక్రమానికి ఏజీఎం అంజయ్య, ఆర్ ఐ అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు రకాల సైన్స్ నమూనాలను పరిశీ లించారు. విద్యార్థుల ప్రతిభను చూసి ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ప్రస్తుతం వైజ్ఞానిక సాంకేతిక రంగంలో ప్రాముఖ్యతను తెలియజేస్తూ వారి అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డి నేటర్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ అంజుమ్, డీన్‌కోటయ్య , సిబ్యాచ్ ఇంచార్జ్ గిరిబాబు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై సమీక్ష సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్ల తో విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి పెన్షన్లు, వేసవి కాలంలో త్రాగునీరు ఏర్పాట్లు,ఎం ఎస్ ఎం ఈ సర్వే , ప్రతి నియోజక వర్గం లో ఏం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటు, సోలార్ విద్యుత్ సంస్థల కొరకు భూమి కేటాయింపు మొదలగు పలు ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై సూచనలు చేశారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మంచి ప్రవర్తనతో పెన్షన్ దారులను గౌరవిస్తూ చెడ్డ పేరు రాకుండా పెన్షన్లు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5-30 వరకు చెయ్యాలని, మిగిలినవి మరుసటి రోజు చేయాలని,పెన్షన్ దారుల కు ఐ వి ఆర్ ఎస్ సందేశం వినిపించాలని ఆదేశించారు. వేసవిలో నీటి సరఫరా సమస్యలు ఉండకుండా సజావుగా చేయాలని, పరీక్షలు చేసిన క్లోరినేషన్ చేసిన మంచి త్రాగు నీరు ప్రజలకు అందించాలి అని ఆదేశించారు.కలుషిత త్రాగు నీటి వలన అనారోగ్యం పాలు కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వము అందచేస్తున్న పథకాల పై సర్వే లో వస్తున్న ఫీడ్ బ్యాక్ ను అనుసరించి సంబంధించిన అధికారులకు సర్వేలో వస్తున్న విషయాలు తెలిపి సరిచేసుకోవాలని ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరారు. ఎం ఎస్ ఎం ఈ సర్వేను జాగ్రత్తగా నిర్వహించాలని మార్చి 15 కు పూర్తి చేయాలని ,సోలార్ విద్యుత్ సంస్థలకు అవసరమైన భూమి కేటాయింపు చేయాలని ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో సిబ్బ ంది అవకతవకలకు పాల్పడకూడదని ఆయన అన్నారు.పెన్షన్ లబ్ధిదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేయాలని తెలిపారు.

## జాతీయసైన్స్ దినోత్సవ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారతశాస్త్రవేత్త, వైద్యుడు సర్ సి.వి.రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ గౌరవర్థంగా నిర్వహించే జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు శుక్రవారం సిఎస్ పురం కస్తూర్బాగాంధీ విద్యాలయం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ షేక్ రేష్మా సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సైన్స్ అనేది మనజీవితాలపై ప్రభావాన్ని చూపిస్తున్నట్లు సమాజాభివృద్ధిలో సైన్స్ ముఖ్యపాత్ర అని రామన్ ఎఫెక్ట్ అందించిన చారిత్రాత్మక రోజును సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటామని ప్రతివిద్యార్థి సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని ఈసంవత్సరం వికసిత్ భారత్ కోసం విదేశీ ధంగా ఇన్నోవేషన్ నందు ఆధిపత్యం కోసం భార తదేశం సైన్సుకు ప్రాధాన్యత ఇచ్చినట్లు ప్రతివిద్యార్థి శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెజిబివి సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నా రు.

## సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా క్షయనియంత్రణాధికారి డాక్టర్ గోపీనాథ్**



అద్దంకి, మేజర్‌న్యూస్: సీజనల్ వ్యాధులు గురించి ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా క్షయనియంత్రణాధికారి డాక్టర్ ఎం. గోపినాథ్ అన్నారు. దక్షిణ అద్దంకి గాజులపాలెం పట్టణ ఆరోగ్యకేంద్రాన్ని ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కాకానిపాలెం, గాజులపాలెం పట్టణ ఆరోగ్యకేంద్రాల్లోని ఏఎన్ఎంలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏటా సంక్రమించే చికున్ గున్యా, మలేరియా, డెంగీ, విషజ్వరాలు ప్రబలినతరువాత చర్యలు తీసుకునే కంటే ముందస్తు చర్యలు తీసుకోవటం వలన ప్రజలకు మరింత సేవ చేసినట్లవుతుందన్నారు. అనంతరం ఆసుపత్రిలోని దస్త్రాలను పరిశీలించి సంతృప్తి చెందారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ గొట్టిపాటి జయసింహ, డాక్టర్ హేమమాధురి, నోడల్ అధికారి కర్నాటి అర్జున్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాల్లోని ఎంపీపీ ఎస్‌జిసి పాఠశాల నందు ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శుక్రవారం పాఠశాలలో ఘనంగా జరిగాయి. పాఠశాల హెడ్మాస్టర్ టి.రత్న ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు తమ ప్రావీణ్యాలతో ప్రాజెక్టులు నమూనాలను పరిశీలన చేసె వారిలో శాస్త్రీయ ఆలోచన శాస్త్రీయ వైఖరిని పెంపొందించుకోవాల్సిందిగా తెలియజేశారు. విద్యార్థులు అందరూ శాస్త్రీయ ఆలోచన శాస్త్రీయ విధానాలను అనుసరించవలసిందిగా కోరారు. అనంతరం సివి రామన్. ఫోటోకు పూలమాలతో వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల ప్రాజెక్టులకు బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమం ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు లు. కోటపాటి శ్రీనివాసులు, డి.బాలకృష్ణ నాయక్, సుష్మ, పాల్గొని కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మార్టూరు పాత సొసైటీ బ్యాంకు దగ్గర టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జండా వందనం చేశారు. ముందుగా కుట్టు మిషన్ సృష్టికర్త విలియం హోవే చిత్రపటానికి మహిళా అధ్యక్షురాలు లక్ష్మీప్రియ లేడీస్ టైలర్ బాల నాగేశ్వరి జ్యోతి ప్రజ్వలన, చేసి పుష్పాలంకరణతో సత్కరించారు. అనంతరం మండల అధ్యక్షులు లైట్ వేర్ టైలర్ పఠాన్ ఖాదరవలి, జండా ఆవిష్కరణ చేశారు. మార్టూరు టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పురుషులు మహిళలు ర్యాలీతో కోలలపూడి గ్రామంలోని మామిడి తోటకు విహారయాత్రకు వెళ్లి అక్కడ సభా కార్యక్రమం జరిపి,ఆ తర్వాత అందరు వన భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పఠాన్ హుస్సేన్ (విమల్ టైలర్) పట్టణ అధ్యక్షులు, ఫ్యాషన్ టైలర్ ఖాజావలి, ఆదిల్ టైలర్ కరీముల్లా, సుభాని టైలర్ సుభాని, న్యూ ఆదిల్ వలి చీఫ్ గెస్ట్ ఎస్ కే. బాషా, కేబుల్ టీవీ జిహెచ్ నగర్, ఎస్కే కరీముల్లా, వరగాని, మహిళలు బాల నాగేశ్వరి, రజని, సుమలత, షాకిర, తాజ్ టైలర్ ఎస్.కె.మౌలా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం నిర్మూలనకు అవగాహన కార్యక్రమం



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్ : బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారులు అక్రమ మద్యం నిర్మూలనలో భాగస్వాములు కావాలని కోరారు బాపట్ల ఎక్సైజ్ సీఐ గీతిక. బాపట్ల జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఉన్నతాధికారుల సూచనల మేరకు జి.దేవ దత్త్, డిపిఇఓ బాపట్ల, బి.వెంకటేశ్వర్లు, ఎఇఎస్ బాపట్ల, పి.గీతిక, పి. ఐఐ బాపట్ల సిబ్బం దితో కలిసి ఎ కేటగిరీ గ్రామం స్టువర్టుపు రం ఐడి 2 వినియోగంలో భాగంగా 2వ గ్రామం స్టువర్టుపురం ప్రజలకు వినియోగానికి సంబంధించి ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యం, మాదకద్రవ్యాల వాడకం, అక్రమ మద్యం తయారీ, రవాణా, అమ్మకం, వినియోగంపై తీసుకున్న క్రిమినల్ చర్యల గురించి వారికి వివరించి, తమ ప్రాంతంలో అక్రమ మద్యం నిర్మూలనలో భాగస్వాములు కావాలని కోరారు.

## వైభవంగా ప్రసన్నాంజనేయునికి దశ సహస్ర కదళీఫలార్చన



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో స్వామివారికి అమా వాస్య సందర్భంగా దశ సహస్ర కదళీఫ లార్చన శుక్రవారం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రాతఃకాల సుప్రభాతం, గోపూజ, బిందెతీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం, అలంకరణ తదుపరి వేదపండితులు అర్చకులు ఉభయ దాతలు వేదస్వస్తి మంగళవాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ వినాయక స్వామి వారికి సుబ్రహ్మణ్య స్వామి వారికి జీవధ్వజ ఉష్ట్రవాహనానికి నారికేళఫల సమర్పణ జరిగాయి. తదుపరి గణపతి పూజ ఋత్విక్వ రుణ తదనంతరం11 ఆవృత్తములుగా దేవస్థానం వేదపండి తులు అర్చకులు దశసహస్రకదళీఫలపూజ కార్యక్రమము నిర్వహించారు. అనంతరం స్వామి వారికి మహానివేదన పంచహారతులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా గుంటూరుకు చెందిన న్యూమార్నింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత పానకాల శ్రీనివాసరావు యశోద దంపతులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పూజ అనంతరం దేవస్థానం వేదపండితుల అర్చకులు ఉభయదాతలను, భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మాఘ అమావాస్య విశేషమ్మైన పర్వదినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడు నేతృత్వంలో ఆలయ సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని క్విజ్ పోటీలు



బాపట్ల, మేజర్‌న్యూస్: విద్యార్థులు చిన్నతనం నుంచి విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి కలిగి ఉండాలని బాప ట్ల ఉప విద్యాశాఖాధికారి కె సురేష్ కుమార్ అన్నారు.శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ,సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యం లో జిల్లా స్థాయి సైన్స్ క్విజ్ పోటీలు స్థానిక మునిసిపల్ హై స్కూల్ లో నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఏ డి ఈ ఓ సురేష్ మాట్లాడుతూ సమాజానికి మేలు చేసే వస్తువులను, విషయాలను కనుగొనేందుకు తమ జీవితాలను ధారపోసిన శాస్త్రవేత్తలను ప్రతీ విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ముందుకు సాగాలని అన్నారు. విజ్ఞాన శాస్త్ర రంగంలో పెరుగుతున్న భారతదేశం పాత్రను, అంతర్జాతీయ రంగంలో నిర్వహించవలసిన భూమికను సైన్స్ దినోత్సవ ఇతివృత్తం తెలియజేస్తున్నదని అన్నారు. సార్ సివి రామన్ యొక్క రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ సంస్మరణార్థం ప్రతియేటా ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారన్నారు. ఫిబ్రవరి 28 ని జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం 1986లో ప్రకటించిందని తాను రామన్ ఎఫెక్ట్ అన్న సిద్ధాంతాన్ని కనుగొన్నట్టు సర్ సి.వి. రామన్ అదే రోజున ప్రకటించారన్నారు.ఇందుకోసం ఆయనకు 1930లో ప్రతిష్టాత్మక భౌతిక శాస్త్ర నోబెల్ బహుమతిని ప్రదానం చేశారన్నారు. ప్రతి కుటుంబంలోని వారూ విజ్ఞాన శాస్త్ర ప్రయోజనాలను అనుభవిస్తున్నారని, పరికరాలను ఉపయోగిస్తున్నారని అన్నారు. మానవజాతి శ్రేయస్సు లక్ష్యంగా, దేశంతోపాటు, విదేశాల్లోని విజ్ఞానశాస్త్ర సమాజం సైన్స్ అధ్యయనంలో ఆనందాన్ని అనుభవిం చడానికి, కలిసి కట్టుగా పనిచేయడానికి తగిన అవకాశాలను అందించడానికి సైన్స్ కొత్తశకానికి నాంది పలికిందని అన్నారు.కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్,ఎం ఈ వో లు నిరంజన్,డి ప్రసాద రావు,గీతా యంగ్ సైంటిస్ట్ అధ్యక్షులు పలివేటి మురళీ కృష్ణ, జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి, సికిందర్ మీర్జాన్, జిల్లాలోని వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు విద్యా ర్థులు పాల్గొన్నారు.సైన్స్ క్విజ్ విజేతల వివరాలు ఇలా ఉన్నా యి. ప్రాథమిక పాఠశాలల విభాగం లో మొదటి బహుమతి బి బాల యశ్వంత్ కుమార్,పి దేవేంద్ర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దేవాంగపురి జాండ్రపేట ద్వితీయ బహుమతి జె. ప్రమిద, డి.లీలా సుప్రియ ప్రత్యేక పురపాలక ప్రాథమిక పాఠశాల బాపట్ల తృతీయ బహుమతి ఎన్ హేమదీక్ష టి.జస్విన్ సుబ్బారాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ కొండుబొట్లవారిపాలెం బాపట్ల హై స్కూలు స్థాయి విజేతలుప్రథమ బహుమతి సరస్వతి మెమోరియల్ గర్ల్స్ హై స్కూల్ బాపట్ల నుండి బి జ్ఞాన తేజశ్రీ,కె యశ్వంత్ ద్వితీయ బహుమతి మున్సిపల్ హై స్కూల్ బాపట్ల నుండి షేక్ జాను, మహీధర హసన్ తృతీయ బహుమతి జిల్లా పరిషత్ హై స్కూల్ బూదవాడకు చెందిన ఏ సుస్మిత, ఎన్ యాస్మిన్ గెలుచుకున్నారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

అద్దంకి, మేజర్‌న్యూస్: ఇంటర్ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఆయా పోలీస్టేషన్లకు ప్రశ్నాపత్రాలు చేరాయి. ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. శనివారం ఉదయం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష జరగనుంది. అద్దంకి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీచైతన్య జూనియర్ కళాశాల, విశ్వభారతి జూనియర్ కళాశాలతో పాటు బల్లికురవ, సంతమాగులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 359, శ్రీచైతన్య జూనియర్ కళాశాల వద్ద 410, విశ్వభారతి జూనియర్ కళాశాల వద్ద 271, బల్లికురవ ప్రభుత్వజూనియర్ కళాశాల వద్ద 135 మంది, సంతమా గులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద 165 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షాకేంద్రాల వద్ద నిఘాకెమెరాలు ఏర్పాటు చేశారు. చరవాణిలు, డిజిటల్ వస్తువుల్ని కేంద్రలోనికి అనుమతించరు. పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని సీఐ ఏ.సుబ్బరాజు తెలిపారు. పరీక్షాకేం ద్రాల సమీపంలో గుంపులుగా ఉండకూడదన్నారు.

## 16న హలో మాల.. ఛలో ఒంగోలు జయప్రదం చేయండి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిలోని అంబేద్కర్‌నగర్‌లోని, అంబేద్కర్ విగ్రహం దగ్గర, మాల మహాసభ జిల్లా కన్వీనర్ వేమా.బాలకోటి అధ్యక్షతన మాలల సాంస్కృతిక కళాజాతరల కరపత్రం ఆవిష్కరణ జరిగింది. అనంతరం డాక్టర్ చప్పిడి వెంగళరావు, దండేల.కృష్ణలు సంయుక్తంగా మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన చీమకుర్తి లో జరగవలసిన మాలల సాంస్కృతిక కళా జాతరలు కు,రాష్ట్ర నలు మూలల నుండి రెండు వేల మంది కళా కారులు రావడం వలన వారికి అకామి డేసన్ మరియు ట్రాన్స్ పోర్ట్ సౌకర్యాల దృష్ట్యా,నిర్వాహకుల అభిప్రాయాల నిర్ణయం మేరకు మార్చి16వ తేదీన ఒంగోలు అంబేద్కర్ కళా ఆడిటోరియంలో మాలమహాసభ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు.రాష్ట్రంలో లక్ష మంది మాల కుటుంబాలు కళల మీద ఆధారపడి జీవిస్తున్నారు.వీరికి ఈ రోజు వరకూ ప్రభుత్వాల నుండి ఎటువంటి పధకాలు,పెన్షన్ లు అందలేదు అని అన్నారు.లక్ష కుటుంబాల మాల కళా కారులకు ప్రభుత్వం నుండి పెన్షన్ లు, సంక్షేమ పధకాలు మంజూరు చేయాలని డిమాండ్ తో ఈ కళా జాతరలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్ పాడు నియోజకవర్గ మాలమహాసభ కన్వీనర్ మట్టిగుంట రామాంజి, ఆహ్వాన సంఘం సభ్యులు చావాబత్తిన. బ్రహ్మయ్య, బత్తుల.శ్రీనివాసరావు, అంబేద్కర్ యూత్ పాల్గొన్నా రు.

## నేటి నుంచి కొత్త మోటారు వాహన చట్టం అమలు

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మార్చి ఒకటి నుంచి కొత్త మోటారు వాహన చట్టం అమల్లోకి వచ్చిందని ఎస్ఐ వి.మహేష్ అన్నారు. ప్రజలంతా ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ట్రాఫిక్ నిబంధన లు తప్పక పాటించాలని ఎస్సై అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. మైనర్లకు వాహనాలను ఇస్తే కొత్త నిబంధన ప్రకారం జరిమానాతో పాటు జైలు శిక్ష తప్పదని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే రూ.25వేలు వరకు జరిమానా విధించవచ్చన్నారు. మద్యం సేవించి వాహనాన్ని నడిపితే 6 నెలల జైలు, రూ.పది వేల అపరాధ రుసుం చెల్లించక తప్పదన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ఫోన్‌లో మాట్లాడినా, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపినా చర్యలు తప్పవన్నారు. హెల్మెట్ వినియోగం వలన ప్రమాదాల బారినుంచి బయటపడచ్చుని, గమ్యానికి తొందరగా చేరుకోవాలనే తపనతో అతి వేగంగా వాహనాలను నడిపి మన ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. కొంత సేపు ఆలస్యమైనా సురక్షిత ప్రయాణం మేలు చేకూరుస్తుందన్నారు. యువత అతి వేగంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారని, కొందరైతే బైక్ రేసింగ్ అంటూ అతివేగంతో నడపి తల్లితండ్రులకు తీరని శోకాన్ని మిగిలిస్తున్నారన్నారు. ప్రతిఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు.

## నందనవనం అంగన్వాడి కేంద్రంలో గోరుముద్దలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్‌లో పిల్లలకు గోరుముద్దులతో ఈ పాఠశాలలో అంగన్వాడి కార్యకర్త సుభాషిని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పిల్లలకి అందిస్తున్నామని ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తున్న వాటిని బాలింతలకు గర్భిణి స్త్రీలకు నెలవారి నివేదికలో సమర్పిస్తున్నట్టు ఆమె సందర్భంగా తెలిపారు. అయితే అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు విద్యతో పాటు ఆటపాటలు అందిస్తున్నట్లు మరోసారి గుర్తు చేశారు. అయితే ఈనెల 18వ తేదీన నిర్వహించిన జ్ఞాన జ్యోతి నిర్వహించిన శిక్షణలో నేర్చుకున్న అంశాలను పిల్లలకు అర్థమయ్యే రీతిలో విద్య అందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రధానంగా అంగన్వాడి కేంద్రంపై గ్రామంలో ఉన్న ప్రజలకు తల్లిదండ్రులకు నమ్మకం కలిగించే విధులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టామని కార్యకర్త సుభాషిని పేర్కొన్నారు. పిల్లల తల్లిదండ్రులతో మా అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం నుంచి పిల్లలకు ఆడుకుని ఆట సామాగ్రిని కల్పించడం జరిగిందన్నారు. ప్రతినెల మా కేంద్రంలో నిర్వహించే సమావేశాలకు పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా పాల్గొవాలని ఇక్కడ జరిగే కార్యక్రమాలు తెలుసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# గణిత టాలెంట్ టెస్ట్‌లో పందిళ్ళపల్లి విద్యార్థుల ప్రతిభ



వేటపాలెం, మేజర్‌న్యూస్: గత డిసెంబర్‌లో ప్రపంచం గర్వించదగ్గ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవం సందర్భంగా వేటపాలెం, చిన్నగంజాం, చీరాల, కారంచేడు మండలాలకు సంబంధించి చిన్నగంజాం మ్యాథమెటిక్స్ కాంప్లెక్స్‌లో గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ టెస్ట్‌లో నాలుగు మండలాల నుండి 450 మంది స్టూడెంట్స్ పాల్గొనగా, ప్రథమ స్థానాన్ని పందిళ్ళపల్లి హైస్కూల్ విద్యార్థి పృధివి ధనుష్ 50కి 50 మార్కులు సాధించి, 4 వేల రూపాయల నగదు బహుమతి, రెండు మెమెంటోలు, రెండు సర్టిఫికెట్లు సాధించడం జరిగింది. మరొక విద్యార్థి గుత్తి మోహిత్ విజయ్ కుమార్ 50కి 49 మార్కులతో ద్వితీయ స్థానాన్ని పొంది, 2800 రూపాయల నగదు బహుమతి, రెండు మెమెంటోలు, రెండు సర్టిఫికెట్లు సాధించడం జరిగింది. సజ్జా దివ్యశ్రీ వేటపాలెం మండల స్థాయిలో తృతీయ స్థానాన్ని సాధించి, 600 రూపాయల క్యాష్ ప్రైజ్, మెమెంటో, సర్టిఫికెట్ సాధించడం జరిగింది. చిన్నగంజాం లో కాంప్లెక్స్ చైర్మన్ డి.రత్నకుమారి, మండల విద్యాశాఖ అధికారులు అజయ్ బాబు, వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బహుమతులు స్వీకరించడం జరిగింది. పందిళ్ళపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.శేఖరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంతటి విజయం సాధించడానికి కారణమైనటువంటి గణిత శాస్త్ర ఉపాధ్యాయులు గుంటూరు శివశంకర్, కటకం నారాయణ, విద్యార్థులను అభినందించారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు చెరుకూరి రాంబాబు, బండ్ల భారతి, స్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ సొసైటీ అధ్యక్షులు ఊటుకూరి శ్రీమన్నారాయణ, సెక్రటరీ దశరథరామిరెడ్డి, జాయింట్ సెక్రటరీ కడెం రాముడు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థినీ, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## మేడం లక్ష్మినారాయణకి గుంటక నివాళి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందిన వెలిగండ్ల మండలం జిల్లెలపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మేడం లక్ష్మీనారాయణ మృతి పట్ల కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్, వైఎస్ఆర్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి శుక్రవారం ఆయన స్వగ్రామం వెళ్లి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. మేడం లక్ష్మీనారాయణ రెడ్డి కుటుంబానికి వైయస్సార్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు మేడం లక్ష్మీనారాయణ రెడ్డి మృతి వైఎస్ఆర్ పార్టీకి తీరని లోటని దద్దాల, గుంటక అన్నారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, కనిగిరి మండలం అధ్యక్షులు జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్లు, మేడం ఆదిరెడ్డి, సీనియర్ నాయకులు రమణయ్య, కుప్పన బోయిన వెంకటరామయ్య, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పల్నాటి భాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు గూడూరి అనిల్, ఆవుల తిరుపతిరెడ్డి, కత్తెర వెంకటేశ్వర్లు, కసిరెడ్డి శ్రీను, శ్రీరాములు, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మాకు ఉపాధి కల్పించకపోతే ఉద్యమం తప్పదు

కందుకూరు రూరల్, మేజర్‌న్యూస్: ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్లు తీసుకువచ్చి మా ఉపాధి కోల్పోయేలా చేస్తుంది అని, దానికి ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించకపోతే ఉద్యమం తప్పదని ఏఐటీయూసీ అనుబంధ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్స్ యూనియన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి కుంచాల సిద్దయ్య హెచ్చరించారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు కట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ ఇటీవల జరిగిన మహాసభలో మాకు ఉపాధి కల్పించకపోతే భవిష్యత్తు కార్యాచరణలను రాష్ట్ర కమిటీ తీర్మానించిందని అందులో భాగంగా మార్చి 1వ తేదీ నుండి నల్ల బ్యాడ్జీలు కట్టుకొని మేము విధుల్లోకి వెళ్ళటం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఆనంద మోహన్, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్స్ రీడర్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇ.మాల్యాద్రి, కందుకూరు డివిజన్ అధ్యక్షుడు డి శ్రీను, కోశాధికారి జే.రాము, రీడర్స్ మల్లికార్జున, వంశీకృష్ణ, మధు, కుమార్, శివ, చరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## 2న మండల సర్వసభ్య సమావేశం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఈ నెల 2న ఆదివారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు రామన మహాలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు శాఖల వారీగా పూర్తి సమాచారంతో హాజరు కావాలన్నారు. ఈ సమావేశానికి జెడ్పిటిసి సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు హాజరవుతారని తెలిపారు. సమావేశానికి గైర్హాజరైన అధికారుల పై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పెద్ద వెంకటరెడ్డి మృతికి జంకె సంతాపం



తర్లపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధలోని తర్లుపాడు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భవనం రామచంద్రారెడ్డి తండ్రి పెద్ద వెంకటరెడ్డి బుధవారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో గుంటూరులోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆయన బుధవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న మార్కాపురం మాజి శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి, భవనం వెంకటరెడ్డి కుటుంబ సభ్యులకు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మహాశివరాత్రికి రామతీర్థం ఆదాయం రూ.4.83 లక్షలు

### దేవస్థాన కార్యనిర్వణాధికారి రజిని కుమారి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: రామతీర్థం పుణ్యక్షేత్రానికి మహాశివరాత్రికి మోక్ష రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి 4 లక్షల 83 వేల 330 రూపాయల ఆదాయం వచ్చిందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి డి రజనీకుమారి తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా భారీగా భక్తుల హాజరు కావడంతో హుండీ ఆదాయం 61 వేల 540 రూపాయలు, ప్రత్యేక దర్శనానికి 59 వేల 380 రూపాయలు, అభిషేకాలకు 57 వేల 250 రూపాయలు, షాపుల వల్ల 3వేల 160 రూపాయలు, కొబ్బరికాయలు 88 వేల రూపాయలు, కొబ్బరి చిప్పలు 14 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి రజనీకుమారి తెలిపారు.

## శ్రీ విశ్వకర్మ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రైలర్స్ డే వేడుక



పంగులూరు, మేజర్ న్యూస్:శ్రీ విశ్వకర్మ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సమాజానికి అవసరమైన ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. శుక్రవారం మండలంలోని రేణంగివరంలో శ్రీ విశ్వకర్మ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ దర్జీ కళా దినోత్సవం బ్రహ్మం గారి దేవస్థాన ప్రాంగణం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్ సృష్టి కర్త విలియమ్స్ హెూ ని గుర్తు చేసుకొని, ప్రపంచానికి అంకితం చేసిన కుట్టు మిషన్ గురించి ఎంతో మందికి జీవనధారం కల్పించిన ఆయన కృషిని శ్రీ విశ్వకర్మ సేవా ట్రస్ట్ సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా ట్రైలర్ వృత్తిని నిర్వహిస్తున్న పలువురు మహిళా టైలర్స్ ని ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విశ్వ కర్మ సేవా ట్రస్ట్ సభ్యులు తక్కెళ్ళ పాటి రామకృష్ణ ,తక్కెళ్ళ పాటి నాగేంద్ర ప్రసాద్ ,రావినూతల శ్రీనివాసరావు,పి. విశ్వరూపాచారి , బి. శ్రీనివాసరావు. టి శ్రీనివాసరావు పలువురు సంఘీయులు పాల్గొన్నారు

## పొగాకు బ్యారీని దగ్ధం - ఐదు లక్షల ఆస్తి నష్టం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామంలో కొమ్మలపాటి సుధాకర్ చెందిన పొగాకు బారిని దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కొమ్మలపాటి సుధాకర్ చెందిన పొగాకు బెనిల్లో ఆకు కాలుస్తుండగా మొద్దు గొట్టంపై కర్ర జారిపడింది. దీంతో ఆకు అంతా మంటలు వేసి అగ్నికి ఆహుతి అయింది. విషయం తెలుసుకున్న నిర్వాహకుడు టంగుటూరు అగ్నిమాపకంకు సమాచారం అందించారు. అప్పటికే రైతు తన బ్యానీలు సాగుచేసిన ఆకు అంతా ఖాళీ బూడిదయింది. ఈ విషయాన్ని కందుకూరు టూబకు బోర్డ్ అధికారులకు సమాచారం అందించారు. సుమారు ఐదు లక్షల వరకు నష్టం వాటిని కొమ్మలపాటి సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేలు వచ్చి దాని అంచనాలు తయారు చేసి వాటి విలువ ఎంత అయి ఉంటుందో ఖర్చు వివరాలు తెలియ పరుస్తారని బోర్డు అధికారులు తెలిపారు.

## ఆల్ఫా ఇంగ్లీష్ మీడియం హై స్కూలు లో ఘనంగా సైన్స్ ఫెయిర్

పొదిలి, మేజర్ న్యూస్ : సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న తన ప్రఖ్యాత రామన్ ఎఫెక్ట్ కనుగొన్న కారణంగా పొదిలి ఆల్ఫా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో సైన్స్ పెయిర్ ఘనంగా నిర్వహించారు. 1నుండి 10వ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆల్ఫా విద్యాసంస్థల డైరెక్టర్ మాలకొండ రెడ్డి పాల్గొని తమ విద్యార్థినీ విద్యార్థులను ఇంత గొప్పగా తీర్చిదిద్దుతున్న ప్రిన్సిపల్ ఏడుకొండలు, శశికళ, నజీర్ మరియు ఉపాధ్యాయని ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర బృందాన్ని అభినందించారు.



# జాతీయ విజ్ఞాన దినోత్సవంలో ప్రకాశం ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రదర్శన






కందుకూరు, మేజర్‌న్యూస్: జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా కందుకూరు జెడ్‌పి హెచ్ గర్ల్స్ స్కూల్‌లో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు డీన్ డా. లక్ష్మణరావు ఆధ్వర్యంలో ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహించారు. మల్టీపర్పస్ స్ప్రేయర్, క్రాప్ సేవర్, స్మార్ట్ కూలర్, బయో గ్యాస్ జనరేషన్ వంటి వినూత్న ప్రాజెక్టులు ప్రదర్శనలో ఆకర్షణగా నిలిచాయి. స్కూల్ హెచ్‌ఎం కె.ద్వారకారాణి కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపి, ఇటువంటి ప్రదర్శనలు స్కూల్ విద్యార్థులలో శాస్త్రసాంకేతిక అభిరుచిని పెంపొందిస్తాయని అన్నారు. స్కూల్ పి. డి లు యం. రాజ్యలక్ష్మి, కె.ఆదిలక్ష్మి ఈ ప్రదర్శన విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించే గొప్ప అవకాశం అని పేర్కొన్నారు.కరస్పాండెంట్ డా. కె. రామయ్య మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు, పరిశ్రమ నిపుణుల ప్రదర్శనలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో నూతన ఆలోచనలకు దారి తీస్తాయి. ఈ ప్రయత్నాల్లో భాగస్వామ్యం కావడానికి ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, సామాజిక బాధ్యతగా రైతు కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రకాశం విద్యార్థులను పరిష్కారశోధకులుగా తీర్చిదిద్దతున్నామని తెలిపారు.

ఈ ప్రదర్శనలో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బి. వైష్ణవి, కె.వినయ్, సి.శంకర్, యం. విజయేంద్ర, యస్. కె షాహీద్, వి.శ్రీహరి, డి.సాయిశ్రీ, డి.మానిషా, వి.భాగ్యలక్ష్మి, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఘనంగా సైన్స్ పేర్ డే వేడుకలు

### ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వివిద పాఠశాలల్లో శుక్రవారం సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈసందర్బంగా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనల్లో భాగంగా చిన్నారులు తయారు చేసిన ప్రాజెక్టులు పలువుర్ని ఆకట్టుకున్నాయి ఈప్రాజెక్టులు తయారు చేయడం ద్వార చిన్నారుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలిగి తీసి వారి మెదడుకు మరింత పదును పెట్టేందుకు దోహదపడుతుం దని పేర్కొన్నారు. ఈసందర్బంగా చిన్నారులు ప్రయోగించిన సైన్స్ ప్రాజెక్టులను వివిద పాఠశాలల విద్యార్దినీ విద్యార్దులు వారి తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించారు అనంతరం ఎంపికైన ప్రాజెక్టు తయారు చేసిన విద్యార్దులకు బహుమతులు అందచేశారు. మద్దిరాలపాడు లోని శ్రీసూర్య విద్యానికేతన్‌లో చిన్నారి హేమంత్ శ్రీకార్తికేయ ప్రదర్శించిన వృదాగా పోతున్న నీటిని వినియోగించుకొనే విదానం తెలిపే నమూన ఆకట్టుకుంది అదేవిదంగా ఉప్పుగుండూరు సరస్వతి హైస్కూల్‌లో సైన్స్ పేర్ డే వేడుకలు సందర్బంగా విద్యార్దినీ విద్యార్థు ప్రదర్శించిన స్వేదజలం నమూనా మూడనమ్మకాలు నమ్మ వద్దు సైన్స్ ముద్దు అంటూ బాబాల పేరతో చేసే మోసాలు గాలిలో తేలే బాబా వేషదారణలో చిన్నారులు నటించిన ప్రదర్శన పలువుర్ని ఆకట్ట కున్నాయి వాటితో పాటు పలు ప్రదర్శనలను సైన్స్ నమూనాలతో వివరించారు.అదేవిదంగా అమ్మనబ్రోలు విజ్ఞానభారతి హైస్కూల్‌లో సైన్స్ పేర్ డే వేడుకలు నిర్వహించారు. ఈసందర్బంగా చిన్నారులు రక్తపరిక్షలు ద్వార రక్తవర్గాలను కనగొనే ప్రయోగం ఆకట్టుకుంది ఆ ప్రయోగాన్ని అమ్మనబ్రోలు కెనరాబ్యాంకు మేనేజరు జి ఏడుకొండలు తిలకించారు. అదేవిదంగా మండలంలోని వివిద ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ పేర్ డే వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఉప్పుగుండూరు సరస్వతి హైస్కూల్ డైరెక్టరరు ఎన్ నాగభూషణం, హెచ్‌ఎంషేక్ వహీద్, కె. శ్రీనివాసరావు, మద్దిరాలపాడు శ్రీసూర్యవిద్యానికేతన్‌లో ఎంఇఓ రవి, డైరెక్టరు రామాల వెంకట్రామిరెడ్డి, హెచ్‌ఎం. విజయలక్ష్మి, ఇన్ చార్జి కిరణ్ చంద్ర, అమ్మనబ్రోలు విజ్ఞానభారతి హైస్కూల్ డైరెక్టరు జమీర్ తదితరులు ఉన్నారు.

# రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం: ఒంగోలు ఆర్డీవో



మద్దిపాడు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వేతో గ్రామాల్లో ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని రైతులు దగ్గరుండి తమ భూములు సర్వే చేయించుకోవాలని ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న అన్నారు. శుక్రవారం మద్దిపాడు తాసిహల్దార్ కార్యాలయంలో కొలచనకోట గ్రామంలో భూ సర్వే పై అన్ని అంశాలు తాహసిల్దార్ సృజన కుమార్‌తో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ రెవిన్యూలో పలు సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారానికి భూ సర్వే ఉపయోగపడుతుందన్నారు. క్షేత్రస్థాయి అధికారులు జాగ్రత్తగా ఉండి, నిర్లక్ష్యం వీడి పారదర్శకంగా పనిచేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులతో మర్యాదగా మెలగాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే మంచి గుర్తింపు వస్తుందన్నారు. సర్వే టీం జవాబు దారితనంగా బాధ్యతగా పని చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సృజన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు పిహెచ్ సి, సి హెచ్ సి ల్యాబ్‌ను పరిశీలించిన మలేరియా అధికారి

పొదిలి, మేజర్‌న్యూస్: ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పొదిలి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలోని ల్యాబ్ ను శుక్రవారం డి ఎం హెచ్ ఓ టి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జిల్లా మలేరియా అధికారి మధుసూదన్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా కు సంబంధించిన ప్రతి రికార్డు ఉండాలని మలేరియా చార్టులు ఉండాలని ల్యాబ్ టెక్నీషియన్లను ఆదేశించారు.

ల్యాబ్ లలో మలేరియా టెస్టులతో పాటు మిగిలిన పరీక్షలు కూడా చేయాలని సూచించారు. ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల సిబ్బంది స్నేహపూర్వకంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు ఎం సుగుణ కుమార్, శరత్ చంద్ర, సిహెచ్ సి వైద్యులు కృష్ణ, వెంకటరెడ్డి, వివి నర్సారెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తల పరిశోధనలు స్మరించుకోవాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : శాస్త్రవేత్తలు కనుగొన్న పరిశోధనలను విద్యార్థులు ఎప్పుడు గుర్తించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీదేవి అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం. శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థి దశ నుండే ప్రయోగాలు చేయడం, ప్రకృతి పరిశీలన చేయడం అలవాటుగా మార్చుకోవాలని దేశానికి శాస్త్రవేత్తలు చేసిన సేవలను గుర్తించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో క్విజ్ కార్యక్రమం, సైన్స్ ప్రాజెక్ట్ ల రూపకల్పన, సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ సాయి కిషోర్, సైన్సు ఉపాధ్యాయులు యు శ్రీనివాసన్, టి సంధ్యారాణి, కెవి శేషారావు, పర్రె వెంకట్రావు, కే. పద్మశ్రీ, దేవ సహాయం, ఎన్ నాగేశ్వరరావు, జి.సుబ్బారెడ్డి, నిర్మల తదితరులు పాల్గొన్నారు. పాఠశాలలోని 1200 మంది విద్యార్థులకు సైన్స్ ఉపాధ్యాయులు స్నాక్స్ పంపిణీ చేశారు. విద్యార్థులు శాస్త్రవేత్తల గురించి ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది.

## రాష్ట్ర బడ్జెట్లో మైనార్టీలకు 5434 కోట్లు కేటాయించడం అభినందనీయం

### –టిడిపి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్



పొదిలి ,మేజర్‌న్యూస్ : రాష్ట్ర బడ్జెట్లో మైనార్టీల సంక్షేమం కోసం 54 34కోట్లు కేటాయించి , ముస్లిం వర్గాల పట్ల తమకున్న ప్రేమను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాటుకున్నారని జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్ అన్నారు. ఇది జనరంజకమైన బడ్జెట్ అని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఈ బడ్జెట్ ఎంతో ద్రోహదపడుతుందని పేర్కొన్నారు. మైనార్టీల అభివృద్ధికి ఎన్నడు తెలుగుదేశం పార్టీని ఆదుకుంటుందని ఆయన గుర్తు చేశారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉర్దూ యూనివర్సిటీకి 2000 ఎకరాలు కేటాయించిందని చెప్పారు. నాంపల్లి లో హజ్ హౌస్ నిర్మాణం, పాతబస్తీ అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేశారన్నారు. ప్రస్తుతం కడపలో హజ్ హౌస్ పనులు 90 శాతం పూర్తయ్యాయన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగుల కు గంట ముందే కార్యాలయం నుండి ప్రభుత్వం అనుమతినిచ్చిందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో మైనార్టీల సంక్షేమం కోసం 54 34కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మైనార్టీ న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎం ఏ షరీఫ్ లకు రసూల్ మహ్మద్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## మర్యాదపూర్వక కలయిక



పొదిలి, మేజర్‌న్యూస్ :బిజెపి రాష్ట్ర సీజన్ నాయకులు ముప్వల సుబ్బయ్యను మండల బిజెపి నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అభివృద్ధికి, ప్రజలకు సేవలందించే మంచి గుణం ఉన్న దోర్నాల రమణారెడ్డికి మండల అధ్యక్ష పదవి ఇవ్వడం పట్ల వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మండల అధ్యక్షులు రమణారెడ్డి సహకారంతో పార్టీ బలోపేతానికి తామంతా సమిష్టిగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు షేక్ భాష, సయ్యద్ బాషా, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ సూర్యవిద్యానికేతన్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని అన్నవరప్పాడు 2వ లైన్‌లో శ్రీ సూర్యవిద్యానికేతన్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. దీనిని పాఠశాల కరస్పాండెంట్ రామాల వెంకటరామిరెడ్డి, ప్రిన్సిపాల్ బిఎస్ఆర్ శాస్త్రి ప్రారంభించారు. వివిధ తరగతుల విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రదర్శనల ద్వారా తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. 7వ తరగతి విద్యార్థి యశ్వంత్ చే పునరుత్పాదక ఇంధన ఉద్యానవనం ప్రదర్శించబడింది. ఫైరోజీ, ప్రవస్తి, కాత్యాయనిచే నీటి చక్రం ప్రదర్శించినది. 7వ తరగతి బాలప్రవీణ్ చే సముద్రంపై హైడ్రాలిక్ బ్రేక్ పనిచేయడం ప్రదర్శించబడింది. 6వ తరగతి రోహిత్ చే రెయిన్ డిటెక్టర్ ప్రదర్శించబడింది. 7వ తరగతి బాలగోపాల్ చే వంపుతిరిగిన పదార్థం ప్రదర్శించబడింది. 8వ తరగతి హస్వంత్, రవికిరణ్ హరీష్‌లు చంద్రయాన్-3 ప్రదర్శించబడింది. జస్వంత్, ఎస్వంత్, జాయ్ లతిక ఆమ్లాలు, క్షారాల సూచికలు వారి సృజనాత్మకత ద్వారా ప్రదర్శించబడింది. ధరణి మరియు సాన్విక్ నీటి శుద్ధీకరణను ప్రదర్శించారు. సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, సాయినాథ్‌లు మార్గనిర్దేశం చేశారు.

## రోడ్డు భద్రతా నియమాలు అనుసరించి వాహనాలు నడపండి: ఎస్ఐ



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : రహదారి భద్రత మనందరి భాద్యత, రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ప్రతి వాహనదారుడు పోలీసులకు సహకరించాలనీ ఎస్సై శివరామయ్య కోరారు. కేంద్ర మోటార్ వెహికల్ చట్టం మార్చి ఒకటవ తేదీ నుండి అమలులోకి వస్తున్నందున ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఐ.పి.యస్ ఉత్తర్వులు మేరకు తేది 01.03.2025 నుండి కొత్త చలానాలు అమలులోకి వస్తున్నందున ప్రజలందరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, తమ వాహనాలకి సంబంధించిన ఉపయోగంలో ఉన్న డాక్యుమెంట్స్ అన్నీ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అందరూ కూడా అమెండ్మెంట్ అయిన వాహన చట్టాన్ని గౌరవిస్తూ, అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, జరిమానాల బారిన పడకుండా ఉండాలని మద్దిపాడు మండలం ప్రజలను కోరారు.

## దర్జీల సమస్యలను పరిష్కరించాలి

కొనకనమిట్ల, మేజర్ న్యూస్: దర్జీల సమస్యలను పరిష్కరించాలని దర్జీల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు మునగపాటి చెన్నారావు, కోటిరెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గుజ్జుల ఎలమందరెడ్డి ట్రస్ట్ భవనంలో టైలర్స్ డే సందర్భంగా కుట్టుమిషన్ శాస్త్రవేత్త విలియం హెూవే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు చెన్నారావు మాట్లాడుతూ రెడీమేడ్ దుస్తుల వల్ల దర్జీలకు ఆదరణ తగ్గిందన్నారు. నేడు దర్జీలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని తెలియజేశారు. గత ప్రభుత్వం దర్జీలకు ఏడాదికి 10000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం వల్ల కొంత భరోసా ఉండేది అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మమ్ములను మరిచిపోయిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేసి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. అంతే కాకుండా టైలర్ సంక్షేమం కోసం కంప్యూటర్ టైలరింగ్ శిక్షణ ఇచ్చే కార్యక్రమాలు చేపట్టి దర్జీలను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్జీల సంఘం కార్యదర్శి ఇమ్మడిశెట్టి రమణయ్య, సహాయ కార్యదర్శి డోల అంకయ్య, కోశాధికారి పోలూరి ఎలమంద, దర్జీల సంఘం మాజీ అధ్యక్షులు పి చిన్న, గౌరవ అధ్యక్షులు రాఘవయ్య వీరయ్య, కాశీం, అంబటి శ్రీను పాల్గొన్నారు.



## ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలి

### దర్శి ఏ డి ఏ బాలాజీనాయక్




పొదిలి ,మేజర్‌న్యూస్ :వ్యవసాయ శాఖ నుండి విశిష్ట గుర్తింపు సంఖ్య తీసుకోవడంతో ప్రతి రైతు ప్రభుత్వ పథకాలు అందుకోవచ్చని దర్శి ఏ డి ఏ బాలాజీ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కాటూరివారి పాలెం గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు పాస్ బుక్, ఆధార్ కార్డు, ఆధార్ కార్డుతో అనుసంధానమైన ఫోన్ నెంబర్ ను తీసుకువచ్చి విశిష్ట గుర్తింపు సంఖ్యను తీసుకోవచ్చన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర కంటే రైతులు తక్కువ ధరలకు అమ్ముకోవద్దని మండల వ్యవసాయ శాఖ అధికారి జైనులాబ్దిన్ కోరారు. కందులకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు 7500 ఉంటుందని, మార్క్ పేడ్ ఆధ్వర్యంలో వ్యవసాయ ప్రాథమిక కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి కందులను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రవిలో వేసిన పంటలను ఈ పంటలో నమోదు చేసుకొని, ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. అనంతరం వివిధ పంటల సాగులో తీసుకోవాల్సిన మెలకువలు గురించి రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీఈఓ విజయకుమారి, రైతులు పాల్గొన్నారు.

## సబ్సిడీ యంత్రాలను లబ్ధిదారులకు అందజేత

### పశుసంవర్ధక శాఖ అధికారిణి డాక్టర్ బేబీ రాణి.



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మద్దిపాడు మండలంలో సబ్సిడీపై వచ్చిన పశువుల మేతను కత్తిరించే యంత్రంను జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బేబీ రాణి ప్రారంభించారు. శుక్రవారం మద్దిపాడు గ్రామంలో పశు పోషకురాలికి మేతను కోసేందుకు యంత్రాన్ని సబ్సిడీపై అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేత కోసే యంత్రాన్ని 40 శాతం సబ్సిడీతో ఇస్తున్నామని తెలిపారు. 33 వేల రూపాయల విలువైన ఈ యంత్రాన్ని 40 శాతం సబ్సిడీపై లబ్ధిదారులకు 20 వేల రూపాయలకే అందించినట్లు పశుపోషకులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. శనివారం నుండి మార్చి నెలాఖరు వరకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు నాలుగు నుండి ఎనిమిది నెలల వయసుగల ఆడ దూడలకు బ్రూ సెల్లో సిస్ వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నామని పశుపోషకులు ప్రభుత్వం అందిస్తున్న ఈ సదవకాశాన్ని వినియోగించుకొని పశువులు వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడి సుకన్య రావు, పశు వైద్యులు అనిల్, పశు సంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో పలు పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం మద్దిపాడు లో నాగార్జున రెసిడెన్షియల్ స్కూల్, నారాయణ ఉన్నత పాఠశాల నందు ఈ వేడుకల్లో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయటానికి ఇటువంటి సైన్స్ దినోత్సవాలు ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభ, ప్రస్ఫుటంగా కనిపిస్తుందనీ ఈ సందర్భంలో వెల్లడవుతాయని అటువంటి వారిని గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే జీవితంలో వారు ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్లు సుబ్బారావు. సురేష్ లతోపాటు మద్దిపాడు ఎస్సై శివరామయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.